నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

19వ వసంతంలోకి ...

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 9 జనవరి 2026 పేజీలు 11








## పెద్దేముల్ ఎంపీడీఓ

# ఎవరు ?




పెద్దేముల్ మండల పరిషత్ కార్యాలయం

- ఎంపీడీఓ కుర్చీ కోసం సూపర్‌డెంట్ – ఎంపీఓ పోటీ
- సూపర్‌డెంట్‌కు ఇన్‌చార్జీ ఎంపీడీఓ సీఈఓ నుండి ఉత్తర్వులు
- ఉత్తర్వులు జారీ అయిన కొనసాగుతున్న పాతవారే

పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 08): పెద్దేముల్ మండల పరిషత్ ఎంపీడీఓ ఎవరనే ఆసక్తి నెలకోంది. దీంతో గత రెండు రోజుల నుండి కింది స్థాయి సిబ్బంది, ఇతరులు అయోమయంకు గురవుతున్నారు.ఎంపీడీఓ కుర్చీ కోసం అటు సూపర్‌డెంట్, ఇటు మండల పంచాయతి అధికారి (ఎంపీఓ) పోటి పడుతున్నారు. గతంలో పెద్దేముల్ ఎంపీడీఓగా నియమితులైన హరీష్‌కుమార్ ఇక్కడ బాద్యతలు చేపట్టి కమీషనర్ ఆఫ్ పంచాయతీ రాజ్ (సీపీఆర్)కు ఆన్‌డ్యూటి బేసిల్‌లో డిప్యూటేషన్ పై వెళ్లారు.అప్పటి నుండి ఎంపీడీఓ పోస్టు ఖాళీగానే ఉంది.గతంలో పెద్దేముల్ మండలంలో సూపర్‌డెంట్‌గా


మిగతా 2లో


# చెట్టుకు ఢీకొట్టిన కారు..

## నలుగురు విద్యార్థులు దుర్మరణం, ఒకరి పరిస్థితి విషమం





- శంకర్‌పల్లి మండలం మీర్జాగూడ గేటు వద్ద ఘటన
- మృతుల్లో ముగ్గురు ఇక్ఫాయ్ కళాశాల విద్యార్థులు, బిబిఏ,ఎంజీఐటికి చెందిన ఒకరు
- శోకాన్ని మిగిల్చిన బర్త్ డే పార్టీ
- మృతుల కుటుంబాల్లో విషాదం, మిన్నంటిన రోదనలు


2లో








# తుక్కుగూడలో ఐవీ ద్రవం తయారీ కంపెనీ

- తుక్కుగూడలో ఐవీ ద్రవం తయారీ కంపెనీ
- నేడు ప్రారంభించనున్న సీఎం రేవంత్‌రెడ్డి
- హాజరు కానున్న మంత్రులు, ఎమ్మెల్యేలు


2లో







## గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం

- పాల్గొన్న మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 08)ః గాంధీభవన్ లో టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం గురువారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశం తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఏఐసీసీ తెలంగాణ వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సమావేశంలో పీసీసీ, డీసీసీ


మిగతా 2లో


## మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేద్దాం..

- మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేద్దాం...
- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్...
- పలు వార్డుల్లో రూ. 40.50కోట్లతో అభివృద్ధిపనులకు శంకుస్థాపన...


2లో




# పెద్దేముల్ ఎంపీడీఓ ఎవరు ?

*మొదటిపేజీ తరువాయి...*

పనిచేసి వేరే మండలంకు డిప్యూటేషన్‌పై వెళ్లిన జర్నప్పకు అప్పట్లో ప్రభుత్వం పెద్దేముల్ మండల ఇన్‌చార్జ్జి ఎంపీడీఓగా బాద్యతలు అప్పగించింది.కొంత కాలం ఇన్‌చార్జ్జి ఎంపీడీఓగా పనిచేస్తు జర్నప్ప మండలంలో పదవి విరమణ పోందారు. అప్పటి నుండి మళ్లీ ఎంపీడీఓ పోస్టు ఖాళీగా ఉంది.అప్పట్లో సూపర్‌డెంట్ ఎవరు లేక పోవడంతో ఎంపీఓ గా పనిచేస్తున్న రతన్‌సింగ్‌కు ఇన్‌చార్జ్జి ఎంపీడీఓగా బాద్యతలు అప్పగించారు.ఆయన ప్రస్తుతం పెద్దేముల్ మండల ఎంపీఓతో పాటు కొంత కాలంగా ఇన్‌చార్జ్జి డీయల్‌పీఓ, పెద్దేముల్ ఇన్‌చార్జ్జి ఎంపీడీఓగా కోనసాగుతున్నాడు. కొంత కాలంగా ఇన్‌చార్జ్జి ఎంపీడీఓ రతన్‌సింగ్, పంచాయతి కార్యదర్శుల మధ్య సమన్వయం లేక పోవడం విషయం మండలంలో చర్చనీయాంశంగా మారింది.అయితే ఇటీవల పెద్దేముల్ మండల పరీషత్ కార్యాలయంకు


PROCEEDINGS OF THE CHIEF EXECUTIVE OFFICER, ZPP VIKARABAD DIST

Present: Sri. M.Sudhir,M.A.,

Procs No: 109/A1/2025 Dt: 05.01.2026

Sub:- Estt - ZPP Vikarabad – Sri V.Rathan Singh , MPDO(FAC), Relieved for the post of MPDO(FAC) of MPP Peddemul - Alternate arrangement for the post of MPDO MPP Peddemul -Orders-Issued.

Ref:- 1.Application of Sri V.Rathan Singh, MPDO(FAC) MPP Peddemul Request Letter No: NIL, Date: 11.11.2025
2. Note approval of the Collector &Special Officer, ZPP Vikarabad Dist, Date: 05.01.2026.

***

ORDERS:-

In the reference cited, Sri V.Rathan Singh MPDO(FAC) MPP Peddemul has requested to be relieved from the post of MPDO(FAC) MPP Peddemul due to health issues.

In view of above Sri.R.Venkata Krishna, Superintendent, MPP Peddemul is hereby placed in Full Additional Charge (FAC) of the post of MPDO,MPP, Peddemul with effect from 05.01.2026 (A/N) until further orders.

Sri.R.Venkata Krishna , Superintendent, MPP Peddemul is instructed take charge immediately and report compliance to the undersigned without delay.

Chief Executive Officer
ZPP Vikarabad District

Copy to Sri.R.Venkata Krishna, Superintendent MPP Peddemul
Copy to Sri.V.Rathan Singh MPDO(FAC) MPP Peddemul
Copy to the Special Officer, MPP Peddemul for information
Copy to the DPO Vikarabad district for information
Copy to the DRDO, DRDA, Vikarabad District for information
Copy to the All District Officers in Vikarabad District
Copy to Concerned DTO/STOs

Copy Submitted to the Directir, PR&RE, Telangana, State Hyderabad for favour of kind information
Copy submitted to the Collector & Specail Officer, ZPP Vikarabad District

సూపర్‌డెంట్ వచ్చిన వెంకటకృష్ణకు గత రెండు రోజుల క్రితం ఉన్నతాధికారులు పెద్దేముల్ మండల ఇన్‌చార్జ్జి ఎంపీడీఓగా నియమిస్తూ ఉత్వర్వులు జారీ చేశారు. వెంకటకృష్ణ గురువారం బాద్యతలు చేపట్టవలసి ఉంది. కాని ప్రస్తుత పనిచేస్తున్న ఇన్‌చార్జ్జి ఎంపీడీఓ రతన్‌సింగ్ తన సీటును ఖాళీ చేసేందుకు సుముఖంగా లేదని తెలసింది. రతన్‌సింగ్ నిరాకరించడంతోనే వెంకటకృష్ణ ఇంక బాద్యతలు చేపట్టలేదని తెలస్తుంది.జిల్లా సీఈఓ నుండి ఈ నెల 5న ఉత్తర్వులు వెలుబడినప్పటికి బాద్యతలు అప్పగించకపోవడం పై మండలంలో చర్చజరుగుతుంది. దీంతో పెద్దేముల్ మండల పరిషత్ అభివృద్ది అధికారి ఎవరనే విషయమై ఆసక్తి నెలకోంది.కొత్తగా ఇన్‌చార్జ్జి ఎంపీడీఓగా ఉత్తర్వులు అందుకున్న వెంకటకృష్ణ ఈ నెల 7న మర్యాద పూర్వకంగా స్థానికి ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డితో పాటు పలువురు మండల నాయకులను కలిశారు.కాగ పెద్దేముల్ మండలంలో రతన్‌సింగ్ ఇన్‌చార్జ్జి ఎంపీడీఓగా కొనసాగుతారా? లేక ఉన్నతాధికారులే ఇచ్చిన ఉత్వర్వులను వెనక్కి తీసుకుంటారా వేచిచుడాలి.

# గాంధీభవన్‌లో టీపీసీసీ విస్తృతస్థాయి కార్యవర్గ సమావేశం

*మొదటిపేజీ తరువాయి...*

కమిటీలను మరింత బలోపేతం చేయడం, పార్టీని క్షేత్రస్థాయిలో పటిష్టంగా నిర్మించడం, రానున్న మున్సిపల్, కార్పొరేషన్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణ ప్రణాళికలపై విస్తృతంగా చర్చించారు. ప్రజా సమస్యలను ఉద్యమాత్మకంగా ముందుకు తీసుకెళ్లే దిశగా పార్టీ శ్రేణులు పనిచేయాలని నేతలు సూచించారు. ఈ విస్తృతస్థాయి సమావేశంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ పాల్గొని, జిల్లా స్థాయిలో పార్టీ బలోపేతానికి చేపడుతున్న కార్యక్రమాలు, రాబోయే ఎన్నికలపై చేపట్టాల్సిన కార్యాచరణను పార్టీ అధిష్టానం దృష్టికి తీసుకువచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు తదితర కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తక్కుగూడలో ఐవీ ద్రవం తయారీ కంపెనీ

**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 8) :** ప్రజారోగ్యం కోసం, అత్యవసర వైద్య సదుపాయాలకు హైదరాబాద్ ప్రాంతం హబ్ కానుంది. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలకు పెట్టుబడిదారులు తోడవడంతో కంపెనీలు ముందుకు వస్తున్నాయి. ఇందులో భాగంగా ఈనెల 9న మహేశ్వరం నియోజకవర్గంలోని తుక్కుగూడలోని ఫ్యాబ్ సిటీలో మనిషా గ్రూప్‌ఆఫ్ కంపెనీ సుజిన్ మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ ఐవీ ద్రవం తయారీ కంపెనీని సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా నేటి ఉదయం 10.30 గంటలకు ప్రారంభించనున్నారు. ఇందుకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేశారు. సీఎంతో పాటు శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, రాష్ట్ర పరిశ్రమలు, ఐటీశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శాసన మండలి ప్రభుత్వ చీప్‌విఫ్ డాక్టర్ పట్నం మహేందర్‌రెడ్డి, టీజీఐసీసీ చైర్మన్‌టి.నిర్మల జగ్గారెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునితా మహేందర్‌రెడ్డి,ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, మల్‌రెడ్డి రంగారెడ్డి, కాలె యాదయ్య, రాష్ట్ర వైద్యశాఖ మజీ మంత్రి లక్ష్మారెడ్డి,జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి,టీజీఐఐసి వైస్ ఎండి శశాంక, డ్రగ్ కంట్రోల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్ జనరల్ షహనావాజ్ ఖాసీం, మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్ ప్రముఖులు హాజరు కానున్నారు. మనిషా గ్రూప్స్ కంపెనీఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుని దేశంలోనే గొప్పదైన కంపెనీగా స్థాపించే ప్రయత్నం చేస్తుంది. అత్యవసర వైద్యం, ఉపాధి కల్పన, పారిశ్రామిక అభివృద్ధి తదితర అంశాలలు ఇందులో మేళవించి ఉన్నాయని కంపెనీ డైరెక్టర్లు తెలిపారు. దక్షిణ భారత దేశంలో అత్యవసర వైద్యం కోసం అవసరమైన ఇంజెక్టబుల్ ఫ్లూయిడ్(ఐవీ) ద్రవం తయారీ కంపెనీ కంపెంనీల్లో ఇది మొదటిది అవుతుందని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేద్దాం..

**షాద్‌నగర్,మేజర్‌న్యూస్( జనవరి 08 ) :** షాద్‌నగర్ మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధ చేసుకుందాం అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ అన్నారు. గురువారం షాద్‌నగర్ మున్సిపాలిటీలోని పలు వార్డులో రూ.40.50కోట్ల నిధులతో పలు అభివృద్ధి, పనులకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా 9వ వార్డులో 3.04 కోట్లతో రెండు సీసీ రోడ్లు, భగీరథ కాలనీలో పార్కులో పలు అభివృద్ధి, పనులు ప్రారంభించారు. 26వ వార్డులో 46.41లక్షలతో సీసీ రోడ్లు, 25లక్షలతో పార్కులో అభివృద్ధి పనులు, 19వ వార్డులో 22.95లక్షలతో సీసీ రోడ్లు, 27వ వార్డులో 69.70లక్షలతో సీసీ రోడ్లు, 15వ వార్డులో 18లక్షలతో పెండింగ్‌లో ఉన్న మైనార్టీ కమ్యునిటీ భవన నిర్మాణం, 12 వార్డులో 25.76లక్షలతో సీసీ రోడ్డు పనులను



ప్రారంభించారు. విడదల వారిగా అన్ని వార్డులో అభివృద్ధి పనులను చేపట్టి మున్సిపాలిటీని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దడమే తన లక్ష్యం అని తెలిపారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే వార్డుల్లో సమస్యలు తలెత్తాయి అన తెలిపారు. నాసిరకంగా పనులు చేసి ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అభివృద్ధి పనులను చిత్తశుద్ధితో చేపడుతుందని, నాణ్యతలోపిస్తే తగిన చర్యలు ఉంటాయని గుత్తేదారులను హెచ్చరించారు. రానున్న రోజుల్లో మరిన్ని నిధులతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌అలీఖాన్, మున్సిపల్ కమిషనర్ సునీతరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, వైస్ చైర్మన్ విశ్వం, నాయకులు జమృద్‌ఖాన్, రఘునాయక్, బస్వం, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

# చెట్టుకు ఢీకొట్టిన కారు..

- నలుగురు విద్యార్థులు దుర్మరణం, ఒకరి పరిస్థితి విషమం







**శంకర్‌పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 8):** రోడ్డు ప్రమాదంలో నలుగురు విద్యార్థులు మృతి చెందిన సంఘటన మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శంకర్‌పల్లి మండలం దొంతనపల్లిలోని ఇక్ఫాయ్ కళాశాలకు చెందిన నలుగురు బీబీఏ విద్యార్థులు సుమిత్, నిఖిల్, రోహిత్, సూర్య తేజ (ఎకో స్పోర్ట్స్ ( 31 4899) కారులో గురువారం తెల్లవారుజామున నగరంలోని శుభం కన్వెన్షన్‌లో బర్తడే పార్టీకి వెళ్లారు. పార్టీ అనంతరం వారితోపాటు పార్టీకి వచ్చిన ఆకాష్ ను మోకిలా (ఎన్సిడి వివాంటా) లో డ్రాప్ చేయడానికి వెళ్లి, తిరిగి కోకాపేట్‌కు వెళ్లే మార్గంలో మిర్జాగూడ గేట్ సమీపంలో అదుపుతప్పి ఓ చెట్టుకు ఢీకొట్టింది. ఈ పప్రమాదంలో కారులో ఉన్న నలుగురు విద్యార్థులు అక్కడికక్కడే దుర్మరణం చెందారు. మరో విద్యార్థినీ (నక్షత్ర)కు తీవ్రంగా గాయపడింది. దీంతో ఆమెను వెంటనే అంబులెన్స్‌లో నగరంలోని కేర్ ఆస్పత్రికి తరలించారు. సంఘటన తెలుసు కున్న మోకిలా పోలీసులు ఘటన స్థలికి చేరుకున్నారు. కారులో నుంచి మృతులను వెలికి తీశారు. సుమిత్, నిఖిల్, రోహిత్, సూర్య తేజ మృత దేహాలను చేవెళ్లలోని ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం కోసం తరలించారు. తీవ్ర గాయాలైన నక్షత్రను కేర్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుందని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న ట్లు మోకిలా సిఐ వీరబాబు తెలిపారు. బర్తడే పార్టీ మృతుల కుటుంబాల్లో శోకాన్ని మిగిల్చింది. చేవెళ్ల పప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణం రోదనలతో మిన్నంటాయి.

# నిధులు, విధుల కోసం.. సంఘటితంగా పోరాటం

- నెల 10న జిల్లా సర్పంచ్‌ల సంఘం చైతన్య సదస్సున విజయవంతం చేయండి
- రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి




**రంగారెడ్డి, మేజర్ న్యూస్ (జనవరి 8) :** సర్పంచ్‌లకు రావాల్సిన నిధులు, విధుల కోసం సంఘటితంగా పోరాటానికి సిద్ధం కావాలని రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షుడు చింపుల సత్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి చట్టబంధంగా, న్యాయబద్ధంగా రావాల్సిన నిధులు, విధులు, అధికారాల కోసం సంఘటితంగా పోరాడి సాధించుకోవాలని తెలంగాణ పంచాయతీ ఛాంబర్ ఆధ్వర్యంలో ఈనెల 10న జరిగే జిల్లా సర్పంచ్‌ల సంఘం చైతన్య సదస్సును విజయవంతం చేయాలని కొత్త సర్పంచ్‌లు గ్రామాభివృద్ధిలో భాగం కావాలన్నారు. జిల్లా నుంచి రాష్ట్రానికి అధిక నిధులు వెళుతున్నట్లు చెప్పారు. మైనింగ్ నిధులు రూ.500 కోట్లు రావాల్సి ఉందని చెప్పారు. ప్రభుత్వం గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో సంబంధం లేకుండా జిల్లా సర్పంచ్‌లకు ప్రత్యేక నిధి ఏర్పాటు చేసి సర్పంచ్‌లకు నిధులు ఇవ్వాలని కోరారు. ఉమ్మడి రాష్ట్రంలో 1995లో సర్పంచ్‌ల సంఘం స్థాపించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత తన అధ్యక్షతన తెలంగాన పంచాయతీరాజ్ ఛాంబర్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సర్పంచ్‌ల సమస్యల పరిష్కారం కోసం పార్టీలకతీతంగా ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో తొలి సర్పంచ్‌ల సదస్సు నిర్వహస్తున్నామని, జిల్లాలోని సర్పంచ్‌లు పార్టీలకతీతంగా పాల్గొని విజయవంతం చేయాని కోరారు. సమావేశం తర్వాత జిల్లా సర్పంచ్‌ల సంఘం ఎన్నిక ఉంటుందని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడలో సంక్రాంతి సంబరాలు

## ★ ముగ్గుల పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించిన మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి



మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 08): పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 11 తేదీన ముగ్గుల పోటీలు సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పీర్జాదిగూడ బీఆర్ఎస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు నిర్మల ఆధ్వర్యంలో ఆదివారం మేడిపల్లిలోని పార్టీ కార్యాలయం వెనుక మైదానంలో నిర్వహించే ముగ్గుల పోటీల పోస్టర్ మాజీ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొనే వారికి కేసీఆర్ ప్రభుత్వంలోని పథకాలు, సంక్రాంతి పండుగకు సంబంధించిన అంశాలపై పోటీలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి, పార్టీ ప్రధానకార్యదర్శి రఘువర్ధన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఏనుగు మనోరంజన్ రెడ్డి, యూత్ అధ్యక్షులు ప్రభు, శ్యామల సాయిలు, శ్రీనివాస్ రెడ్డి, శ్యామల శ్రీనివాస్, ఆకుల సత్యనారాయణ, ఆంజనేయులు, రాజశేఖర్ రెడ్డి, సతీష్ గౌడ్, అశోక్, శేఖర్, బుల్లెట్ శంకర్, కిరణ్ నాయక్, అమర్ పటేల్ పాల్గొన్నారు.

# సంక్రాంతికి అన్నోజిగూడలో రంగుల సందడి

### యాదాద్రి పార్కులో ముత్యాల ముగ్గుల పోటీలు

### మహిళలకు బోయపల్లి కొండల్ రెడ్డి పిలుపు

ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 08): సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పోచారం డివిజన్ పరిధిలోని అన్నోజిగూడ యాదాద్రి పార్కు తెలంగాణ క్రీడా ప్రాంగణంలో శనివారం ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి తెలిపారు. మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేయాలని ఆయన కోరారు. గురువారం అన్నోజిగూడలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కొండల్ రెడ్డి మాట్లాడుతూ..శనివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ఈ పోటీలు జరుగుతాయని వెల్లడించారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళల కళాత్మక ప్రతిభను వెలికి తీసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు మొదటి బహుమతి రూ.5,000, రెండవ బహుమతి రూ.3,000, మూడవ బహుమతి రూ.2,000, నాల్గవ బహుమతి రూ.1,000 నగదు బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు. అదేవిధంగా పోటీల్లో పాల్గొన్న మహిళలందరికీ ప్రోత్సాహక బహుమతులు అందిస్తామని పేర్కొన్నారు. పోటీలకు గంట ముందుగా అక్కడే పేర్లు నమోదు చేసుకోవాలని, మహిళలు పెద్దసంఖ్యలో పాల్గొని పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మలచాలని కొండల్ రెడ్డి పిలుపునిచ్చారు.

## రాంనగర్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

### ★ మహిళలకు ముగ్గుల పోటీలు



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 08): కుల్కచర్ల మండల పరిధిలోని రాంనగర్ లో సర్పంచ్ రుక్కు భాయ్ కిష్టా నాయక్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిని ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొని ముగ్గుల పోటీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ సత్యమ్మ పాల్గొని న్యాయ నిర్ణేతగా వ్యవహరించి గెలుపొందిన మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. గ్రామాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ప్రశాంతమైన వాతావరణం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి వరుణ్, ఉప సర్పంచ్ చందర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ వరలక్ష్మి, అంగన్వాడి టీచర్ మల్లమ్మ, సునీత, స్థానిక యువత గొల్ల శ్రీనివాస్, గొల్ల సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆశీర్వాదాలు తీసుకున్న సంస్కృతి టౌన్ షిప్ శ్రీగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ మెట్టు బాల్ రెడ్డి



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 08): పోచారం డివిజన్ పరిధిలోని సంస్కృతి టౌన్‌షిప్ శ్రీగిరి వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్‌గా మాజీ కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి ఎన్నికైన సందర్భంగా గురువారం ఆయన మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిని కలిసి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లారెడ్డి మెట్టు బాల్ రెడ్డిని శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని సూచిస్తూ తన పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం మెట్టు బాల్ రెడ్డి ఎమ్మెల్యే మల్లారెడ్డికి శాలువాతో సత్కరించి పూలబుకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోచారం డివిజన్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, సంస్కృతి టౌన్‌షిప్ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నాగారం డివిజన్‌ను రెండు డివిజన్లుగా విభజించాలి

### ★ ఘట్కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డికి టీడీపీ నాయకుల వినతి



కీసర, మేజర్ న్యూస్ (జనవరి 08): గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాగారం డివిజన్‌ను ప్రజల సౌకర్యార్థం రెండు డివిజన్లుగా విభజించాల్సిందిగా కోరుతూ నాగారం డివిజన్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు ఉప్పల్ జోన్ ఘట్‌కేసర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎ. వాణి రెడ్డిను గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... నాగారం డివిజన్ విస్తీర్ణం అధికంగా ఉండటం, జనాభా నిరంతరం పెరుగుతుండటంతో ఒకే డివిజన్‌గా పాలన నిర్వహించడం కష్టసాధ్యంగా మారిందన్నారు. డివిజన్‌ను రెండు భాగాలుగా విభజిస్తే పారిశుధ్యం, తాగునీరు, రహదారులు, వీధి దీపాలు తదితర మౌలిక సదుపాయాలపై మెరుగైన పర్యవేక్షణ సాధ్యమవుతుందని తెలిపారు. ప్రజలకు సేవలు వేగంగా, సమర్థవంతంగా అందించేందుకు ఈ విభజన అవసరమని డిప్యూటీ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డికి విజయవాడకు ప్రసిద్ధమైన కనకదుర్గమ్మ తల్లి చిత్రపటాన్ని టీడీపీ నాయకులు బహూకరించి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కనకదుర్గ ఆలయ కమిటీ సభ్యుడు (విజయవాడ) తాళికోట హరికృష్ణ, నారగం ఉమాశంకర్ గౌడ్, బ్రహ్మం చౌదరి, కోటేశ్వరరావు, ఎన్. కృష్ణారావు, రంగారావు, పి. వెంకటేష్ గౌడ్, జి. ఆంజనేయులు, సుబ్బారావు, ఎ. ఆంజనేయులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా ఘట్‌కేసర్ సర్కిల్ సీనియర్ నాయకులు వి. సంజీవ గౌడ్, టి. మహేష్ బాబు హాజరయ్యారు. నాయకుల విజ్ఞప్తిని సానుకూలంగా స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ వాణి రెడ్డి, అంశాన్ని పరిశీలించి సంబంధిత ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేత



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 08): కుల్కచర్ల మండల పరిధిలోని సాల్విద్ గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బొక్క చిన్న అంజిలయ్య మరణించడంతో విషయం తెలుసుకున్న గ్రామ బీజెపి నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియలు నిమిత్తం రూ.8వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆపత్కాలంలో నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్, నాయకులు సున్నాలి కృష్ణయ్య, గడుసు అశోక్, ఈడిగి నరేష్, జోగు కృష్ణయ్య, ముంగిమళ్ల బాలయ్య, తదితరులు ఉన్నారు.

## నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటాం

### ★ సర్పంచ్ లక్ష్మమ్మ చిన్న రాములు, ఉప సర్పంచ్ సంధ్య ప్రభాకర్ గౌడ్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 08): నిరుపేద కుటుంబాలకు అండగా ఉంటామని సర్పంచ్ లక్ష్మమ్మ చిన్న రాములు, ఉప సర్పంచ్ సంధ్య ప్రభాకర్ గౌడ్ పేర్కొన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని సాల్విడు గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన బొక్క చిన్న అంజిలయ్య మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సర్పంచ్ లక్ష్మమ్మ చిన్న రాములు, ఉప సర్పంచ్ సంధ్య ప్రభాకర్ గౌడ్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పేద ప్రజలను ఆపత్కాలంలో ఆదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండయ్య గౌడ్, వార్డు సభ్యులు గణేష్, నరేష్, శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, అంజలయ్య, రవి, వెంకట్రాములు, నర్సింలు, ఆంజనేయులు, కృష్ణ పాల్గొన్నారు.

## ఘనంగా గంగపుత్ర జాతిపిత సందిరి బాలయ్యవర్ధంతి వేడుకలు





మేడిపల్లి మేజర్ న్యూస్ (జనవరి 08): తెలంగాణా రాష్ట్ర గంగపుత్ర సంఘం ఐధ్వర్యంలో గురువారం మేడిపల్లి లోని ఆ సంఘం కార్యాలయంలో గంగపుత్ర జాతిపిత సందిరి బాలయ్య58వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సంఘం అధ్యక్షుడు సైదులు సంఘ సభ్యులతో కలిసి ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన ప్రజా ప్రతినిధులను సన్మానించారు. ఈ కార్యక్రమంలోసంఘం ఆనంద్,సత్యనారాయణ,నరేందర్, పద్మావతి, ధర్మేంద్ర, ఆదిలక్ష్మి,శివాని ప్రకాశ్ ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుట్టుచప్పుడు కాకుండా పట్టణంలో సెక్స్‌రాకెట్... ఎస్‌ఓటీ దాడుల్లో వెలుగుచూసిన వైనం...

షాద్‌నగర్,మేజర్‌న్యూస్( జనవరి 08 ):షాద్‌నగర్ పట్టనంలో గుట్టుచప్పుడు కాకుండా నడిపిస్తున్న సెక్స్‌రాకెట్‌ను ఎస్‌ఓటీ పోలీసులు బట్టబయలు చేశారు. గురువారం పట్టణంలోని సీఎస్‌కే విల్లాస్ వెంచర్‌లో సెక్స్‌రాకెట్ వ్యాపారం సాగుతుందనే విశ్వసనీయ సమాచారం మేరకు ఓస్‌ఓటీ పోలీసులు పకడ్బంధీగా చేపట్టిన దాడుల్లో ముఠా పట్టుబడింది. విల్లాస్ వెంచర్‌లో కొంతకాలంగా ముంబై, గుజరాజ్ ప్రాంతాలకు చెందిన జావేద్, ఫాతిమా దంపతులు ముగ్గురు యువతులతో వ్యాపారం సాగిస్తున్నారు. ఎస్‌ఓటీ పోలీసులు దాడుల్లో జావేద్, ఫాతీమాతో పాటు నిషా అనే యువతీని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడినట్లు సమాచారం. ఈ విషయమై స్థానిక పోలీసులను అడగగా సమాచారం తెలిదంటున్నారు. అయితే ఎస్‌ఓటీ దాడుల్లో పట్టుబడ్డ వారిని పోలీసులకు అప్పగించినట్లు తెలుస్తోంది... షాద్‌నగర్‌లో గుట్టు చప్పుడు కాకుండ సెక్స్‌రాకెట్ నడుస్తుందన్న విషయం వెలుగుచూడటంతో నియోజకవర్గంలో ఒక్కసారిగా అలజడి నెలకొంది..

# మున్సిపాలిటీల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే కాలె యాదయ్య

**–మూడు మున్సిపాలిటీలకు రూ.45కోట్లు –ఈనెల 12న మంత్రుల చేతుల మీదుగా శంకుస్థాపన**



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 8) : చేవెళ్ల నియోజకవర్గంలోని మూడు మున్సిపాలిటీలకు రూ.15కోట్ల చొప్పున మంజూరయ్యాయని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... చేవెళ్ల నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే తన లక్ష్యమన్నారు. నియోజకవర్గంలోని చేవెళ్ల, శంకర్‌పల్లి, మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలకు రూ.15కోట్ల చొప్పున నిధులు మంజూరయ్యాయని, ఈనెల 12వ తేదీన పలు శంకుస్థాపన కార్యక్రమాలకు మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు హాజరవుతున్నారని, మొయినాబాద్ మండలంలోని కావలిగూడ–చందనగర్ రోడ్డుకు రూ.35కోట్లు, అదేవిధంగా చేవెళ్లలో 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రికి మంత్రులు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. దశలవారిగా మున్సిపాలిటీలను, గ్రామాలను అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పొల్యూష్యన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యానారాయణరెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు లొంక శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సొసైటి మాజీ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, పంచాయతీ ఛాంబర్ జిల్లా గౌరవ అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, కుమ్మెర ఉపసర్పంచ్ పాండుగౌడ్, సీనియర్ నాయకులు జనార్దన్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి, చేవెళ్ల సొసైటి మాజీ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచులు దావల్గారి గోపాల్‌రెడ్డి, జహంగీర్, పడాల ప్రభాకర్, నాయకులు ఆయా మండలాల సర్పంచులు ఉన్నారు.

# లబ్దిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..





ఫరూఖ్‌నగర్, మేజర్‌న్యూస్( జనవరి 08 ):ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ లబ్ధిదారులకు అందజేశారు. గురువారం పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఫరూఖ్‌నగర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన 68మంది లబ్ధిదారులకు 23.35లక్షల వివలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. అదేవిధంగా మున్సిపాలిటీకి చెందిన 48మందికి 20.01లక్షల చెక్కులను అందజే శారు.ఈసంధర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి మాట్లాడుతూ నిరుపేదల ఆరోగ్యం కోసం కాంగ్రెస్ ప్రభత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, సహాయం కోసం ఎంత మంది ధరఖాస్తులు చేసుకున్న వారందరికి ఆర్థిక సహాయాన్ని అందించి వారికి అండగా నిలుస్తున్నట్లు తెలిపారు. సబ్బండ వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊభీలో పూడ్చిందని, కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్థిక సమస్యలను పరిష్కరించుకుంటూ రాష్ట్ర అభివృద్ధి సంక్షేమానికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, వెల్జర్ల గ్రామ సర్పంచ్ ఆర్.బాబునాయక్ , కాంగ్రెస్ నాయకులు బాల్‌రాజ్‌గౌడ్, జాంగారి రవి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి శ్రీకారం

**▶▶ సర్పంచ్ ఏర్పుల మానస వినయ్ ▶▶ ఉపసర్పంచ్ పందుగుల లింగం**




మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 08) : మంచాల గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సర్పంచ్ మానస వినయ్, ఉపసర్పంచ్ పందుగుల లింగం శ్రీకారం చుట్టారు. పదవీ బాధ్యతలు చేపట్టిన కొద్ది రోజుల్లోనే గ్రామంలో సమస్యల పరిష్కారానికి నడుం బిగించారు. అయితే గ్రామపంచాయతీలో నిధులు లేనప్పటికి ముందస్తుగా తన సొంత ఖర్చులతో వివిధ అభివృద్ధి పనులను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మానస వినయ్ మాట్లాడుతూ.. ప్రజలు తనను గెలిపించినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. గ్రామాభివృద్ధి, గ్రామ సమస్యలపై ప్రత్యేక దృష్టి సారిస్తామని అన్నారు. గ్రామంలో నాలుగు రోజుల పాటు ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రధానంగా వీధి దీపాలు, తాగునీటి సమస్య, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. గ్రామంలో విడతల వారిగా వివిధ అభివృద్ధి పనులను చేపడతామని అన్నారు. గ్రామాభివృద్ధికి ప్రజలు తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎద్మ నరేందర్ రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## అవోపా మణికొండ మహిళా విభాగ్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలు



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 08)ః మణికొండలోని ఆర్యవైశ్య ఆఫీసియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ మహిళా విభాగం అధ్యక్షురాలు స్నేహ, కార్యదర్శి మహాలక్ష్మి, కోశాధికారి దేవి ప్రియ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబురాలను అల్కాపూరి టౌన్‌షిప్‌లో స్వామి వివేకానంద పార్క్‌లో అత్యతం భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర అధ్యక్షులు మలిపెద్ది శంకర్, మున్సిపల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సీతారాం దూళిపాళ పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు, క్విజ్ తంబోలా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. 300 మందికి పైగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో అవోపా రాష్ట్ర కార్యవర్గం తరపున మహిళా విభాగపు రాష్ట్ర అధ్యక్షురాలు వందనపు శిల్ప, రాష్ట్ర కార్యదర్శి కాచం నాగరాజు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొడ్డు శ్రీధర్, రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు స్రవ ంతి, న్యాయ నిర్ణేతలుగా పట్లోళ్ల రూపారెడ్డి, వందనపు శిల్ప, డాక్టర్ హీరన్మై తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పక్కన కంపచెట్లు, పిచ్చిమొక్కల తొలగింపుకు శ్రీకారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 08): మాడ్గుల మండలం కలకొండ గ్రామపంచాయతి పరిధిలోని శెనిగెలగుట్టతాండ, సీతారాంతాండల రహదారుల పక్కన కంపచెట్లు, పిచ్చిమొక్కలు పెరిగి వాహనదారులు, ప్రజల రాకపోకలకు ఇబ్బందిగా మారగా ఆయా తాండాల ప్రజలు సమస్యను గ్రామ సర్పంచ్ నకిరెకంటి లక్ష్మమ్మబుచ్చమయ్య, ఉపసర్పంచ్ నాగమణినర్సింహ్మ, పాలకవర్గం దృష్టికి తెచ్చారు. దీంతో బుధవారం ఆయా తాండాల నాయకులు, వార్డుసభ్యులతో కలిసి గ్రామ సర్పంచ్, ఉపసర్పంచ్‌లు సీతారాంతాండ, శెనిగెల గుట్ట తాండ నుండి కలకొండ వరకు రోడ్డుకు ఇరువైపులా ప్రమాదకరంగా పెరిగిన పిచ్చిమొక్కలు, కంపచెట్లను జెసిబి యంత్రం సహాయంతో తొలగించేందుకు పంచాయతి పాలకవర్గం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నకిరెకంటి లక్ష్మమ్మ బుచ్చమయ్య, ఉప సర్పంచ్ నాగమణి నర్సింహ్మగౌడ్, 1వ వార్డు సభ్యులు రాత్లావత్ రాంజీ, 2వ వార్డు సభ్యురాలు రాత్లావత్ సరోజ లక్ష్మణ్, 3వ వార్డుసభ్యులు మేకల ఈశ్వర్, 8వ వార్డుసభ్యురాలు ఆలేటి సునీత నారయ్య, 10వ వార్డుసభ్యులు రాత్లావత్ రఘునాయక్, కారోబార్ డొంకి మహిపాల్, నాయకులు కేశ్యనాయక్, దేవిలాల్ నాయక్,లాలు నాయక్, రాత్లావత్ శంకర్‌నాయక్, బాలమోని యాదయ్య, రాత్లావత్ లచ్చిరాంనాయక్, హన్మంత్ ,రాత్లావత్ లోక్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సంద్రాల్లగడ్డతాండ ఏకగ్రీవ సర్పంచ్, పాలకవర్గానికి ఎమ్మెల్యే కసిరెడ్డి సత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 08): మాడ్గుల మండలం సంద్రాల్లగడ్డతాండను గత నెలలో జరిగిన ఎన్నికల్లో గ్రామపంచాయతి ప్రజలంతా ఏకగ్రీవం చేసుకున్నారు. ఈమేరకు ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డ సర్పంచ్ సభావత్ జైపాల్‌నాయక్, ఉపసర్పంచ్ , వార్డుసభ్యులు బుధవారం మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డిలతో కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని హైద్రాబాద్‌లోని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు సర్పంచ్ జైపాల్‌నాయక్ తెలిపారు. ఈసందర్భంగా సంద్రాల్లగడ్డతాండ జి.పిని ఏకగ్రీవం చేసుకున్నందుకు అభినందించి పాలకవర్గసభ్యులను, కృషిచేసిన కాంగ్రెస్ నేతలను ఎమ్మెల్యే కసిరెడ్డి శాలువాలతో సత్కరించి అభినందించారని సర్పంచ్ వివరించారు. అంతకుముందు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి, కలకొండ మాజీ సర్పంచ్ గొర్రె రవీందర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గొర్రె ఓంప్రకాష్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులను సంద్రాల్లగడ్డ గ్రామపంచాయతి తరపున తాము సత్కరించినట్లు సర్పంచ్ జైపాల్‌నాయక్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నీల, వార్డుసభ్యులతో పాటు తాండాల నాయకులు పాల్గొన్నట్లు ఆయన వివరించారు.

# మృతదేహానికి నివాళులర్పిస్తున్న కేశవులు



అమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి08) పట్టణానికి చెందిన గాజుల సర్వేశ గురువారం ఉదయం తీవ్ర అస్వతగ్గురై మృతి చెందారు. విషయం తెలుసుకున్న మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు, వివిధ పార్టీల నాయకులు, పద్మశాలి సంఘం నాయకులు వెంకటేశ్వర కాలనీలోని నివాసానికి చేరుకొని మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుని కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు,ఆయన మృతి పట్ల ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంత నిర్వహించిన అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# కీసర ఆర్డీవోగా ఎస్. రాజేష్ కుమార్... బాధ్యతల స్వీకరణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 08)ః కీసర రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీవో)గా ఎస్. రాజేష్ కుమార్ గురువారం అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు కీసర ఆర్డీవోగా విధులు నిర్వహించిన కంచర్ల వెంకట ఉపేందర్ రెడ్డి హౌసింగ్ అండ్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్‌కు బదిలీ అయ్యారు. ఎస్. రాజేష్ కుమార్ గతంలో కీసర తహసీల్దార్‌గా విధులు నిర్వర్తించడంతో పాటు, ఎన్నికల ముందు కాలంలోనూ కీసర ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టి ప్రజాపరిపాలనలో విశేష సేవలందించారు. బాధ్యతలు




స్వీకరించిన అనంతరం ఆయన కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి దేవస్థానంను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికి ఆశీర్వచనం అందజేసి, స్వామివారి తీర్థ ప్రసాదాలను సమర్పించారు. అనంతరం కీసర ఆర్డీవో కార్యాలయంలో అడ్మినిస్ట్రేషన్ అధికారి రామ్మోహన్, డిప్యూటీ తహసీల్దార్ భాస్కర్ రెడ్డి ఆర్డీవో రాజేష్ కుమార్‌కు శాలువ కప్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ తటాకం వెంకటేష్ శర్మ, ఈవో కట్టా సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రాజేష్ కుమార్ మాట్లాడుతూ,.. ప్రజలకు న్యాయమైన, పారదర్శక పరిపాలన అందించడమే తన ప్రధాన లక్ష్యమని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో వేగం, బాధ్యతతో ముందుకెళ్తామని స్పష్టం చేశారు.

# జవహర్ నవోదయ విద్యాలయాలే పేద విద్యార్థుల ఆశా దీపాలు

▶▶ గ్రామీణ ప్రతిభకు రెక్కలు, నవోదయాల్లోనే రేపటి చరిత్ర నిర్మాతలు ▶▶ మోడీ నాయకత్వంలో నవోదయాల ద్వారా స్వర్ణ భవిష్యత్తు : ఏనుగు సుదర్శన్ రెడ్డి



కీసర, మేజర్ న్యూస్ (జనవరి 08)ః గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థుల ప్రతిభను వెలికితీసి వారికి ఉజ్వల భవిష్యత్తు అందిస్తున్నవే జవహర్ నవోదయ విద్యాలయాలు అని మాజీ ఎంపీపీ, మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని కీసర డివిజన్‌లో ఏర్పాటు చేసిన జవహర్ నవోదయ విద్యాలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా నవోదయ విద్యాలయాన్ని స్థానికంగా ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించిన మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా అమలవుతున్న నవోదయ విద్యాలయాల పథకం గ్రామీణ, పేద వర్గాల విద్యార్థులకు వరంగా మారిందన్నారు. ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా ప్రతిభ ఉన్న ప్రతి విద్యార్థికి నాణ్యమైన, ఆధునిక విద్య అందించడమే ఈ విద్యాలయాల లక్ష్యమని స్పష్టం చేశారు.నవోదయ విద్యాలయాల్లో ఉచిత వసతి, భోజనం, నాణ్యమైన బోధనతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, విలువల ఆధారిత విద్య అందించడం



వల్ల విద్యార్థుల్లో సంపూర్ణ వ్యక్తిత్వ వికాసం జరుగుతోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న మేధస్సును వెలికితీసి జాతీయ స్థాయిలో పోటీ పడే స్థాయికి తీసుకువెళ్లడమే నవోదయాల అసలైన ఉద్దేశమని వివరించారు. విద్యార్థులతో మాట్లాడిన ఆయన, “నవోదయ విద్యాలయాల్లో చదువుతున్న మీరు రేపటి శాస్త్రవేత్తలు, అధికారులు, నాయకులుగా ఎదిగి దేశ చరిత్రను మలిచే స్థాయికి చేరుకోవాలి. మీకు లభించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కష్టపడి చదవాలి” అంటూ ప్రోత్సహించారు.పేద విద్యార్థులకు మెరుగైన భవిష్యత్తు అందించే ఇలాంటి విద్యా సంస్థలు మరిన్ని ప్రాంతాల్లో ఏర్పాటు కావాల్సిన అవసరం ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో కీసర మండల అధ్యక్షులు బాలరాజు యాదవ్, ప్రధాన కార్యదర్శి నాగరాజు, నాయకులు అశోక్,బండారు శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ యాదవ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన

★ జాతీయ రహదారి 44లో అతివేగంపై కట్టడి చర్యలు




మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 8)ః జాతీయ రోడ్డు భద్రత?2026 మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా, ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతంగా జాతీయ రహదారి 44 పరిధిలోని ఎల్లంపేట ప్రాంతాన్ని గుర్తించి అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో ఎల్లంపేట విలేజ్ పరిధిలోని జాతీయ రహదారి 44పై అతివేగంగా ప్రయాణిస్తున్న వాహనాలను నిలిపివేసి, వారి వేగం వివరాలు, చలాన్ల సమాచారాన్ని గురువారం వాహనదారులకు తెలియజేశారు. అలాగే అతివేగం వల్ల సంభవించే రోడ్డు ప్రమాదాల తీవ్రతపై డ్రైవర్లకు వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేడ్చల్ ట్రాఫిక్ సీఐ మధుసూదన్ మాట్లాడుతూ... జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా వాహనదారుల కోసం ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించామని తెలిపారు. రోడ్డు భద్రతకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రయాణాల్లో పాటించవలసిన మెలకువలను వివరించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనీ, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వాడాలనీ సూచించారు. ట్రాఫిక్ సిగ్నల్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పేర్కొన్నారు.అదనంగా రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు సూచనలు ఇస్తూ ప్రత్యేక అవగాహన కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ట్రాఫిక్ సీఐ మధుసూదన్‌తో పాటు ఆర్ఎస్ఐ రమేష్, మేడ్చల్ ఆర్టీఓ పరిధికి చెందిన శ్రీనివాస్, ఎంవీఐ త్రివేణి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీలకు దరఖాస్తుల ఆహ్వానం

★ మేడ్చల్ జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ వై. దామోదర్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జనవరి 08)ః సీఎం కప్ 2025- 26లో భాగంగా మేడ్చల్? మల్కాజిగిరి జిల్లాలో మండల, అసెంబ్లీ నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా యువజన క్రీడల అధికారి వై. దామోదర్ రెడ్డి తెలిపారు. గురువారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ఆయన వివరాలు వెల్లడిస్తూ, మండల స్థాయి పోటీలు జనవరి 28 నుంచి 31 వరకు, అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి పోటీలు ఫిబ్రవరి 3 నుంచి 7 వరకు, జిల్లా స్థాయి పోటీలు ఫిబ్రవరి 10 నుంచి 14 వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్రీడల్లో ఆసక్తి గల యువతి, యువకులు ఈ పోటీల్లో పాల్గొనడానికి తెలంగాణ ప్రభుత్వ అధికారిక ఆన్లైన్ పోర్టల్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని సూచించారు. రిజిస్ట్రేషన్ కోసం: satg.telangana.gov.in/cmcup/signup సీఎం కప్ ద్వారా యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీసి, ఉన్నత స్థాయి అవకాశాలకు దారి చూపడం లక్ష్యంగా ఈ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్ తెలిపారు.

## ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చోరువతో తిరిన నీటి కష్టాలు : యాలాల సర్పంచ్ శివయ్య



యాలాల మేజర్ న్యూస్ (జనవరి 08)ః మండలం పరిధిలోని గోవిందరావుపేట్ గ్రామంలో గురువారం రాబోయే వేసవి కాలనీ దృష్టిలో పెట్టు కొని గ్రామ ప్రజలకు నీటి కష్టాలు తీర్చేందుకు బోరు ప్రారంభించడం జరిగిందని గ్రామ సర్పంచ్ సిహెచ్ శివయ్య తెలిపారు.తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పేరి రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో గోవిందరావుపేట్ గ్రామంలో ప్రజలకు నీటి కష్టాలు తొలగించారు.దీంతో గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యాలాల గ్రామ సర్పంచ్ శివయ్య మాట్లాడుతూ... ఎమ్మెల్యే సహకారంతో గ్రామ ప్రజలకు మంచినీటి పారిశుద్ధ్యం విద్యుత్ ఇబ్బందులు లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. అదేవిధంగా వచ్చే వేసవికాలం సమీపిస్తున్న తరుణంలో గ్రామ ప్రజలకు నీటి కష్టాలు రాకుండా మందస్తు జాగ్రత్తగా ప్రజలకు నీటి సౌకర్యం కల్పిస్తున్నామని వెల్లడించారు. ప్రతి సమస్యపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించేందుకు తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.గ్రామంలో సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వాటిని క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఉపసర్పంచ్ శోభారాజు రెడ్డి,వికారాబాద్ జిల్లా మాజీ కో-అప్షన్ అధ్యక్షులు అక్బర్ బాబ వార్డ్ సభ్యులు బోయిని ఉమేష్,గ్రామ కమిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అశోక్ నాయి, తదితర నాయకులు పాల్గొన్నారు.

## మోమిన్ పేట్ మండల సర్పంచుల సంఘం అధ్యక్షులుగా కోస్గి సురేందర్



మోమిన్ పెట్ మేజర్ న్యూస్ (జనవరి 08)ః మోమిన్ పెట్ మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులుగా ఎంకేపల్లి గ్రామానికి చెందిన సర్పంచ్ కోస్గి సురేందర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మోమిన్ పెట్ సర్పంచ్ కల కోటి సంధ్య సుభాష్ గౌడ్ బలపరచగా ఎంకేపల్లి సర్పంచ్ కోస్గి సురేందర్ మండల సర్పంచ్ల సంఘ నీఅధ్యక్షులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులుకోస్గి సురేందర్ మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్‌కి మరియు ఆయా గ్రామాల సర్పంచ్లందరికీ కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నాయకులకు పెద్దలందరికీ కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. గ్రామాల అభివృద్ధి సర్పంచ్ల సమస్యల పరిష్కారం సర్పంచ్ల సంక్షేమం దిశగా ముందుకు వెళ్తానని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

★ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మన్నె శంకర్ యాదవ్



మోమిన్ పెట్ మేజర్ న్యూస్ (జనవరి 08)ః ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొంది ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్న వారికి సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఆసరాగా నిలుస్తుంది అని మర్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వై మహేందర్ రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మన్నె శంకర్ యాదవ్ పేర్కొన్నారు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశానుసారం గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఆవరణలో సీఎం రిలీఫ్ ఫండ్ 21..11..500రూపాయలు 40మంది లబ్ధిదారులు చెక్కులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదకరమైన వ్యాధులతో బాధపడుతూ ప్రైవేట్ హాస్పిటల్ చికిత్స పొందిన వారికి ఆయన అన్నారు రాష్ట్ర ప్రభుత్వం పేదల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కోస్గి సురేందర్ నాయకులు సుభాష్ గౌడ్ వెల్చల్ సర్పంచ్ కావలి శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సిరాజుద్ది న్ ఆయా గ్రామాల సర్పంచ్లు లు నాయకులు రఘురాం రెడ్డి ఏ రాజ్ పాషా అప్సర్ మానేయ్య సంజీవరెడ్డి కార్యకర్తలు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై వినతి ప్రతం



మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 08)ః ప్రజా సమస్యలపై త్వరగా అనుకూల మైన సూచనలు జారీ చేయాలని మాజీ కౌన్సిలర్ మరియు ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి వాటర్ వ ర్క్స్ మేనేజింగ్ డైరెక్టర్‌కి వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ రెండు వారాల క్రితం మణికొండ నివాసితులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను వాటర్ వర్క్స్ ఎమ్‌డి మరియు జివిఎమ్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. వాటర్ బోర్డు 56 నెలల బకాయిలతో బిల్లులు జారీ చేస్తూ కాన్ నెంబర్‌లు కేటాయిచండం గురించి చర్చించడం జరిగింది. ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ వ్రాసిన లేకను కూడా ప్రస్తావించారు.

# నర్సాయపల్లి గ్రామ సమగ్రాభివృద్ధికి శాయశక్తులా కృషి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, ఎంపి డాక్టర్ మల్లు సహకారంతో గ్రామాభివృద్ధికి కృషి
- ప్రజలు, పాలకవర్గ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అసంపూర్తిగా ఉన్న గ్రామపంచాయతి భవనాన్ని త్వరితగతిన పూర్తిచేసేలా చర్యలకు జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులకు విన్నపిస్తాం
- నర్సాయపల్లి - కుర్మేడ్ మట్టిరోడ్డును బిటిగా మార్చేందుకు, అప్పారెడ్డిపల్లి, కమ్మగూడెం నక్షబాటల అభివృద్ధికి ఎమ్మెల్యేకు నివేదిస్తాం
- ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో రూ.3లక్షలతో ఇప్పటికే రెండు హైమాస్ట్ లైట్ల ఏర్పాటు, మరో రెండు లైట్లను మంజూరుచేయాలని ఎమ్మెల్యేను కోరుతాం
- బిసి కాలనీలో రూ. 50లక్షలతో అండర్‌డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టి సంపూర్ణ పారిశుధ్య గ్రామంగా నర్సాయపల్లిని తీర్చిదిద్దుతాం
- రూ. 10లక్షలతో చేపట్టే మహిళా సంఘం భవన నిర్మాణానికి పంచాయతి పాలకవర్గం శ్రీకారం
- వారంలోనే రూ. 10లక్షలతో సిసి రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభించడం జరుగుతుంది
- నర్సాయపల్లి అభివృద్ధిపై సర్పంచ్ కొత్త జ్యోతిగౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 08): ఉమ్మడి మాడ్గుల గ్రామపంచాయతి నుండి ప్రత్యేక జి.పిగా ఏర్పాటుకాబడ్డ నర్సాయపల్లి గ్రామ సమగ్రాభివృద్ధికి శాయశక్తులా కృషిచేస్తున్నట్లు గ్రామ నూతన సర్పంచ్ కొత్త జ్యోతిగౌడ్, మాజీ ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్‌లు తెలిపారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవిలతో పాటు అభ్యుదయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డిల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు సాధించి గ్రామపంచాయతిలో నెలకొన్న ప్రజా సమస్యల పరిష్కారానికి, గ్రామాభివృద్ధికి పాటుపడతామని వారు వివరించారు. ఈ మేరకు నర్సాయపల్లి గ్రామాభివృద్ధికి చేపడుతున్న చర్యలను బుధవారం సర్పంచ్, మాజీ ఎంపిటిసి దంపతులు వివరిస్తూ కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో 10 లక్షల రూపాయలతో మంజూరైన సి.సి రోడ్ల నిర్మాణాలను వారంరోజుల్లో ప్రారంభించనున్నట్లు తెలిపారు. అదేవిధంగా నర్సాయపల్లి బీసి కాలనీలో ప్రజలు అంతర్గత మురుగుకాల్వలు లేక ఇబ్బందులు పడుతున్నందున అండర్‌డ్రైనేజీ నిర్మాణానికి మరో 50 లక్షల రూపాయలు మంజూరు చేసేలా ఎమ్మెల్యేకు నివేదిస్తామని తెలిపారు. గ్రామస్థులు, పంచాయతి పాలకవర్గసభ్యులు, అధికారులకు తీవ్ర ఇబ్బందిగా మారిన గ్రామపంచాయతి నూతన భవన నిర్మాణం అసంపూర్తిగా ఉన్నందున వెంటనే దాని నిర్మాణం పూర్తిచేసి వినియోగంలోకి తెచ్చేలా మండల, జిల్లా అధికారులకు విన్నపిస్తామని వివరించారు. ఎమ్మెల్యే కసిరెడ్డి సహకారంతో ఒక్కోటి లక్షా 50వేల రూపాయల విలువగల రెండు హైమాస్ట్ లైట్లను ఒకటి బీసి కాలనీలో, మరొకటి పాఠశాల ఎదుట ఏర్పాటుచేసినట్లు చెప్పారు. అంతేగాకుండ గ్రామంలోని ఎస్సీ కాలనీలో , బీసి కాలనీలో ప్రజల సౌలభ్యం కొరకు మరో రెండు హైమాస్ట్ లైట్లు మంజూరు చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డికి విన్నపిస్తామని సర్పంచ్, మాజీ ఎంపిటిసి దంపతులు వివరించారు. నర్సాయపల్లి ప్రజలు, రైతుల యేండ్ల కాలంగా పడుతున్న ఇబ్బందులు గుర్తించి నర్సాయపల్లి నుండి కుర్మేడ్ వరకు ఉన్న మట్టి రోడ్డును బిటిరోడ్డుగా మార్చేందుకు, అదేవిధంగా నర్సాయపల్లి నుండి అప్పారెడ్డిపల్లి , కమ్మగూడెం గ్రామాల నక్ష బాటలను మట్టిరోడ్లుగా అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే, ఎంపిలతో పాటు సంబంధిత అధికారులకు వివరించడం జరుగుతుందని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మొదటి విడతగా నర్సాయపల్లి 10 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని, ఇంకను ఎవరైనా అర్హులు, ఇండ్లులేని పేదలు ఉంటే వారికి రెండో విడతలో ఎమ్మెల్యే కసిరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డిల సహకారంతో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసేలా చూస్తామని పేర్కొన్నారు. అదేవిధంగా అభ్యుదయ భారత్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి ప్రత్యేక చొరవతో నర్సాయపల్లి ప్రభుత్వ పాఠశాలలో అధనపు గదుల నిర్మాణానికి రాష్ట్రప్రభుత్వం 85లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని, ఇట్టి నిర్మాణపనులు త్వరితగతిన, నాణ్యతగా పూర్తిచేసేలా పంచాయతి పాలకవర్గంతో కలిసి సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్‌పై ఒత్తిడి తెస్తామని వారు వెల్లడించారు. గ్రామంలోని మహిళా గ్రూపుల సభ్యురాండ్ల ప్రయోజనార్థం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో నర్సాయపల్లిలో 10 లక్షల రూపాయలతో గ్రామ సమాఖ్య ( డ్వాక్ర) భవన నిర్మాణం చేపట్టనున్నట్లు సర్పంచ్ కొత్త జ్యోతిగౌడ్, మాజీ ఎంపిటిసి కొత్త పాండుగౌడ్‌లు వివరించారు. రాబోవు రోజుల్లో ఎమ్మెల్యే, ఎంపి, కాంగ్రెస్ అగ్రనేతల సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా నిధులు మంజూరు చేయించి నర్సాయపల్లిని సమస్యలు లేని ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దడానికి పంచాయతి పాలకవర్గ సభ్యులు, ప్రజలతో కలిసి శాయశక్తులా కృషిచేస్తామని సర్పంచ్, మాజీ ఎంపిటిసి దంపతులు కొత్త జ్యోతిపాండుగౌడ్‌లు పేర్కొన్నారు.

## ప్రతిభ కలిగిన గ్రామీణ క్రీడాకారులను ప్రతిఒక్కరు ప్రోత్సహించాలి

- వాసుదేవ్‌పూర్‌లో క్రికెట్‌టోర్నమెంట్‌ను ప్రారంభించిన మాజీ జడ్పిటిసి దశరథ్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 08): ప్రతిభకలిగిన గ్రామీణ క్రీడాకారులను పాలకప్రభుత్వాలతో పాటు ప్రజలంతా ప్రోత్సహించాలని కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి, లంబాడహక్కుల పోరాటసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ అధినేత జర్పుల దశరథ్‌నాయక్ అన్నారు. క్రీడాపోటీలు స్నేహభావం పెంపుకు ఎంతగానో దోహదం చేస్తాయని, గ్రామీణ క్రీడాకారులంతా తమలోని ప్రతిభాపాఠవాలను చాటి జాతీయ, అంతర్జాతీయస్థాయిలో రాణించాలని ఆయన కోరారు. కడ్తాల్ మండలం వాసుదేవ్‌పూర్ గ్రామంలో సంక్రాంతి ని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్ ముఖ్య అతిథిగా హాజరై స్థానిక సర్పంచ్, మాజీ సర్పంచ్‌లు, నాయకులతో కలిసి టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుండి క్రీడాకారుల ప్రతిభ వెలికి తీసేందుకు క్రీడాపోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. ఈ సందర్భంగా క్రీడాకారుల కోరికమేరకు స్వయంగా క్రికెట్ ఆడి క్రీడాకారుల్లో ఉత్సాహం నింపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమేష్ నాయక్, ఉప సర్పంచ్ రామకృష్ణ, మాజీ సర్పంచ్‌లు పాత్లావత్ నరేందర్‌నాయక్, లచ్చిరాం నాయక్, రాములు నాయక్, నాయకులు విటల్, గోపి, రవి, రమేష్ , పాండు, శివ, కృష్ణ, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆమనగల్లులో వ్యవసాయ యాంత్రీకరణ పథకం ప్రారంభం



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 08) నేడు మధ్యాహ్నం మూడు గంటలకు ఆమనగల్లు పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో వ్యవసాయ యాంత్రికరణ పథకం ను ప్రారంభిస్తున్నట్లు ఆమనగల్లు ఏ డి ఏ శోభారాణి తెలిపారు. గురువారం ఆమె మాట్లాడుతూ పథకాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభిస్తారని వివరించారు. ఆమనగల్లు డివిజన్ స్థాయి పథకం ప్రారంభోత్సవంలో డివిజన్ లోని రైతులు పాల్గొనాలని ఆమె కోరారు.

# రాంపూర్ అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు అన్న ప్రాసన

### బాలింతలకు గర్భిణీలకు చిన్నారులకు పౌష్టికాహారం అందించాలి : రాంపూర్ సర్పంచ్ నిర్మల శ్రీశైలంయాదవ్




తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 08) : రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వార బాలింతలకు, గర్భిణీస్త్రీలకు, చిన్నారులకు వంద శాతం పౌష్టికాహారం అందించి రక్త హీనతను అధిగమించాలని రాంపూర్ సర్పంచ్ నిర్మల శ్రీశైలంయాదవ్ అన్నారు. ఆమన్‌గల్లు ఐసిడీఎస్ ప్రాజెక్ట్ పరిదిలోని వెల్‌జాల్ సెక్టార్ రాంపూర్ గ్రామంలోని 1,2వ అంగన్వాడి కేంద్రాలలో గురువారం చిన్నారులకు అన్న ప్రసన కార్యక్రమము ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ నిర్మల శ్రీశైలంయాదవ్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు అన్న ప్రసన చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ నిర్మల శ్రీశైలంయాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాల ద్వార బాలింతలకు, గర్భిణీ స్త్రీలకు, చిన్నారులకు పౌష్టికాహారం సక్రమంగా అందించి కర్త హీనత బారినపడకుండా చూడాలన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తి గత పరిశుభ్రత పాటిస్తు, ప్రభుత్వం ద్వార అందించే పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలన్నారు. అంగన్వాడి కేంద్రం అభివృద్ధికి తన వంతు సహకారం ఉంటుందన్నారు. అదేవిధంగా అంగన్వాడి కేంద్రంలోని చిన్నారులకు కుర్చీలు, ఆట వస్తువులు అందజేస్తానని సర్పంచ్ నిర్మల శ్రీశైలంయాదవ్ హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల శ్రీశైలంయాదవ్, సూపర్వైజర్ తిరుమల, అంగన్వాడి కార్యకర్త పద్మ, లక్ష్మిదేవి, హెల్పర్స్ సునిత, నాగమణీ, ప్రైమరీ పాఠశాల ఉపాధ్యాయులు ఖబీర్, వార్డు సభ్యులు, గర్భిణీ స్త్రీలు, చిన్నారులు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామంలో మౌళిక వసతుల కల్పనలో సర్పంచ్ ముందడుగు..



ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్( జనవరి 06 ) :గ్రామంలో మౌళిక వసతులను కల్పించేందుకు గ్రామ సర్పంచ్ ముందడుగు వేశారు. మండల పరిధిలోని పుల్చర్లకుంటతండ, కర్ణంకుంటతండాల్లో దీర్ఘకాలంగా సమస్యగా ఉన్న ప్రజల త్రాగునీటి సమస్యను సర్పంచ్ విస్లావత్ రాజునాయక్ చర్యలు చేపట్టాడు. గురువారం ఆయా గ్రామాల్లో నీటి వసతి కోసం బోరు వేయించారు. త్వరలోనే బోరు నుండి పైప్‌లైన్ నిర్మాణం చేపట్టారు. త్వరలో పనులు పూర్తి చేసి ఇంటింటికి నీరు త్రాగు నీరు అందించి ప్రజల ఇబ్బందులు దూరం చేస్తామని తెలిపారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ఒక్కోటిగా పరిష్కరించి గ్రామా అభివృద్ధికి పాటుపడతా అని, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న సహకారంతో నిధులు తెచ్చి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు. గ్రామంలో నీటి సమస్యను తీర్చేందుకు బోరు వేయడం పట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గణేష్, పంచాయతీ కార్యదర్శి ప్రమోద్, సభ్యులు గణేష్, కవిత, హరియ, దిలీప్, పాండు , వీరేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ పనులు పరిశీలన

మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 08)ః మణికొండ డివిజన్‌లోని క్వార్టర్స్ బతుకమ్మ పార్కులో చిల్డ్రన్స్ ప్లే పరికరాలు, ఓపెన్ జిమ్ పనులను మణికొండ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరేందరెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నొ కార్యాక్రమాలు పండుగలు జరిగే ఈ పార్కులో ఈ ఓపెన్ జిమ్ పరికరాలు కొంచెం సైడ్‌కి అమరిస్తే బాగుంటుందని వారు కొరారు. ఈ కార్యక్రమంలో నాయకులు బి. రవికాంత్‌రెడ్డి, ఈ. జ్ఞానేశ్వర్‌రావు, మాణిక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పీఎం విశ్వకర్మ పథకాన్ని సమర్థంగా వినియోగించుకోవాలి



- జాయింట్ డైరెక్టర్ సి.ఎస్.ఎస్. రావు
- మేడ్చల్‌లో లబ్ధిదారులకు అవగాహన సదస్సు
- డిజిటల్ లావాదేవీలు, మార్కెటింగ్‌పై ప్రత్యేక శిక్షణ



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(జనవరి 08)ః భారత ప్రభుత్వ సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎంఎస్ఎంఈ అభివృద్ధి మరియు సులభతర కార్యాలయం (డిఎఫ్ఓ), హైదరాబాద్, గురువారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పీఎం విశ్వకర్మ పథకం లబ్ధిదారుల కోసం ఒక రోజు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమం జిల్లాలోని ఈసీఐఎల్ ఎన్ఎస్ఐసి జోనల్ కార్యాలయం ప్రాంగణంలో జరిగింది. ఈ అవగాహన సదస్సులో వ్యవస్థాపకత అభివృద్ధి, ఉత్పత్తుల మార్కెటింగ్ విధానాలు, ఎంఎస్ఎంఈ పథకాలపై సమగ్ర సమాచారం అందించారు. అలాగే ఫ్లిప్‌కార్ట్ వంటి ఈ కామర్స్ వేదికల ద్వారా ఉత్పత్తుల విక్రయ అవకాశాలపై ప్రత్యేక సెషన్‌లు నిర్వహించారు. అదేవిధంగా ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ సహకారంతో క్యూఆర్ కోడ్ రూపొందింపు ప్రక్రియపై ప్రత్యక్ష అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి సుమారు 150 మంది లబ్ధిదారులు హాజరుకాగా, 110 మంది లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్ రూపొందింపు విజయవంతంగా పూర్తయింది. దీంతో డిజిటల్ లావాదేవీలకు మార్గం సుగమమైందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ మరియు కార్యాలయ అధిపతి సి.ఎస్.ఎస్. రావు మాట్లాడుతూ, పీఎం విశ్వకర్మ పథకం ద్వారా లభించే ఆర్థిక, సాంకేతిక ప్రయోజనాలను వివరించారు. ఉత్పత్తుల బ్రాండింగ్, ప్రచారం, మార్కెట్ విస్తరణపై అవగాహన పెంచుకుని ఇటువంటి శిక్షణ కార్యక్రమాలను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. అలాగే ఎన్ఎస్ఐసి జోనల్ కార్యాలయం జనరల్ మేనేజర్ వి. సురేష్ బాబు ఎన్ఎస్ఐసి ద్వారా అందుతున్న వివిధ సహాయక సేవలు, వ్యాపార అవకాశాలపై వివరించారు. లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకుని స్వయం ఉపాధిని బలోపేతం చేసుకోవాలని పిలుపునిచ్చారు. లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (కెనరా బ్యాంక్) సి. శివప్రసాద్ బ్యాంకింగ్ విధానాలు, పీఎం విశ్వకర్మ పథకం కింద అందుబాటులో ఉన్న రుణ సదుపాయాలపై అవగాహన కల్పించారు. అర్హులైన లబ్ధిదారులు ఈ పథకం ద్వారా ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ఈ కార్యక్రమం ముగింపులో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న సమస్యలు, సవాళ్లపై బహిరంగ చర్చా సమావేశం నిర్వహించి, వాటి పరిష్కార మార్గాలపై అధికారులు మార్గనిర్దేశం చేశారు. ఈ అవగాహన సదస్సు సూక్ష్మ, చిన్న పరిశ్రమల అభివృద్ధికి దోహదపడుతుందని పాల్గొన్న లబ్ధిదారులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## నంబర్ ప్లేట్ లేని వాహనాలపై కఠిన చర్యలు

- డబిల్ పూర్ ఎక్స్‌రోడ్ వద్ద తనిఖీలు
- ఐదు వాహనాలు సీజ్
- ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరి : ఎస్సై అనిత



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 08)ః ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబ్బిల్‌పూర్ ఎక్స్‌రోడ్ వద్ద ఎస్సై అనిత ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వాహనాల తనిఖీలు నిర్వహించారు. నంబర్ ప్లేట్ సరిగా లేకపోవడం, అవసరమైన పత్రాలు లేకుండా ప్రయాణిస్తున్న వాహనాలను గుర్తించి ఐదు వాహనాలను సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు. తనిఖీల్లో నంబర్ ప్లేట్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై 20 కేసులు నమోదు చేసినట్లు, పెండింగ్‌లో ఉన్న సుమారు రూ.5,000 విలువైన చలానాలను వసూలు చేసినట్లు వెల్లడించారు. నంబర్ ప్లేట్ లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టరీత్యా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు తమ వాహనాలకు సరైన నంబర్ ప్లేట్లు అమర్చుకుని ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు.

## స్వామి వివేకానంద విగ్రహా ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజవంతం చేయాలి

★ బీజేపీ జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 08)ః యువతకు స్ఫూర్తినిచ్చిన స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి జిల్లా కన్వీనర్ కరణం ప్రహ్లాద్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బిజెపి ప్రాంతీయ కార్యాలయంలో మండల అధ్యక్షుడు గుడల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రహ్లాద్ రావు మాట్లాడారు. మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో ఈనెల 10న స్వామి వివేకానంద విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చేవెళ్ల పార్లమెంటు సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, వక్త అప్పల ప్రసాద్ షాద్ నగర్ బిజెపి నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి విచ్చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పార్టీలకు అతీతంగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వార్వాల అంజిలయ్య, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి అంజిలయ్య, ఉప సర్పంచ్ విజయ్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహిపాల్ నాయకులు మొనాచారి, బిచ్చన్న, నీరటి కర్ణయ్య, విద్యార్థి నాయకులు వెంకటేష్, సిద్దయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల భవితకు కార్పొరేట్ తోడ్పాటు

★ అంగన్వాడీ కేంద్రాల బలోపేతానికి... ఎస్బీఐ సీఎస్ఆర్ సేవలు




మేడ్చల్ మేజర్ న్యూస్ (జనవరి 08)ః గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలోని కండ్లకొయ్య ప్రాంతంలోని అంగన్వాడీ కేంద్రాలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పాన్ ఇండియా సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఎస్బీఐ ఆధ్వర్యంలో పిల్లల విద్యా?పోషణాభివృద్ధికి అవసరమైన సామగ్రిని గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కేంద్రాలకు ఎల్ఈడి టీవీలు, రైస్ కుక్కర్లు, వాటర్ ఫిల్టర్లు, స్టెయిన్లెస్ స్టీల్ ప్లేట్లు, గ్లాసులు, కప్పులు, పిల్లలకు ఉపయోగపడే పలకలు, పుస్తకాలు, పెన్సిళ్లు తదితర ఉపకరణాలను పంపిణీ చేశారు. దీని ద్వారా చిన్నారులకు మెరుగైన బోధన వాతావరణంతో పాటు ఆరోగ్యకరమైన పోషణ సదుపాయాలు కలగనున్నాయి. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్, భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షురాలు సముద్రాల హంసా కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లల సమగ్ర అభివృద్ధికి ఎస్బీఐ అందిస్తున్న సీఎస్ఆర్ సేవలు ప్రశంసనీయమని పేర్కొంటూ బ్యాంకు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. మిత్ర హోలిస్టిక్స్ హెల్త్ సొసైటీ చైర్మన్ లక్ష్మి రెడ్డి పిల్లలకు తినే ప్లేట్లు, వాటర్ బాటిళ్లు, బ్యాగులు పంపిణీ చేశారు. ఎస్బీఐ మేడ్చల్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస రావు అంగన్వాడీ కేంద్రాలకు ఎల్ఈడి టీవీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు సముద్రాల కృష్ణ గౌడ్, అంగన్వాడీ సూపర్వైజర్ హైమావతి, అంగన్వాడీ టీచర్లు లత, సుధారాణి, ఆయమ్మలు, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. చిన్నారుల భవిష్యత్తు బలోపేతానికి ఇలాంటి సామాజిక బాధ్యత కార్యక్రమాలు మరింత విస్తరించాలని పలువురు ఆకాంక్షించారు.

# కీసరలో దారుణం...

- క్షణికావేశంలో దాడి.... ఓ నిండు ప్రాణం బలి..!
- దొడ్ల పాల కంపెనీ స్టేట్ మేనేజర్ శ్రీనివాస్‌ని నడిరోడ్డుపై నరికిన పాలవ్యాపారి కిరణ్
- తెల్లవారుజామున ఘటన, కీసరలో సంచలనం రేపిన హత్యప్రయత్నం
- కీసర పోలీసుల అదుపులో హంతకుడు







కీసర, మేజర్ న్యూస్ (జనవరి 08)ః పాల ప్యాకెట్ల బిల్లు చెల్లించమని అడిగినందుకు క్షణికావేశంలో దొడ్ల పాల కంపెనీ మేనేజర్ పై హత్యాయత్నానికి పాల్పడిన సంఘటన కీసరలో సంచలనం రేపింది. ఎప్పుడు ప్రశాంత వతవరణంలో ఉండే కీసర గ్రామం తెల్లవారుజామున జరిగిన ఈ సంఘటనతో ఒక్కసారిగా ఉలిక్కిపడింది. వివరాల్లోకి వెళితే... కీసర పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... కీసర గ్రామానికి చెందిన దోడ్ల పాల బూత్ చినింగని కిరణ్ అలియాస్ పవన్ కళ్యాణ్ గత కొంతకాలంగా పాలబూత్ నడిపించుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో తనకు అవసరమైన పాల ప్యాకెట్లను దొడ్ల పాల కంపెనీ నుండి సరఫరా చేయించుకుంటున్నాడు. నగరంలోని మౌలాలి ప్రాంతానికి చెందిన దొడ్ల పాల బూత్ స్టేట్ ఇంచార్జి కొండపాక శ్రీనివాస్ (50) ప్రతిరోజు ఉదయం తెల్లవారుజామునే దొడ్ల కంపెనీ సంబంధించిన పాల ప్యాకెట్లను కిరణ్‌కు అందించేవాడు. కొంతకాలంగా వీరి వ్యాపారం సజావుగా సాగుతూ వచ్చింది. కానీ దొడ్ల పాల కంపెనీ మేనేజర్ శ్రీనివాస్ కి కిరణ్ పాల ప్యాకెట్ల డబ్బులు సుమారు 38000 బాకీ పడ్డాడు. దీంతో ఆ మేనేజర్ తనకు పాల బిల్లులు చెల్లించాలని లేదంటే దొడ్ల పాల ఫ్రాంచెస్ తొలగించడం జరుగుతుందని తెలిపాడు. ఈ విషయంను జీర్ణించుకోలేని కిరణ్ అతనిపై కక్షను పెంచుకున్నాడు.

పక్కా ప్లాన్ ప్రకారమే... హత్య

పాల ప్యాకెట్ డబ్బులు ఇవ్వాలని ఫోన్ ద్వారా కిరణ్‌ను పలుమార్లు అడిగిన నేపథ్యంలో దొడ్లపాల కంపెనీ మేనేజర్‌ను హత్య చేయాలని కిరణ్ ఒక పథకం పన్నాడు. ప్లాన్ ప్రకారమే గురువారం తెల్లవారుజామున రావాలని డబ్బులు ఇచ్చేస్తారని నమ్మబలికాడు. ఈ క్రమంలో డబ్బులు ఇవ్వాలని అడుగుతుండగానే అతనిపై కిరణ్ మాటల యుద్ధం చేశాడు. అంతటితో ఆగకుండా తన ఆటోలో దాచుకున్న పెద్ద తల్వార్ తీసి నడి రోడ్డుపై విచక్షణరహితంగా శ్రీనివాస్ తల, మీద, పొట్ట భాగంలో పొడిచాడు. అక్కడ చుట్టుముట్టిన వారిని సైతం లెక్కచేయకుండా కిరణ్ అందరిని బెదిరించే ప్రయత్నం చేసి అక్కడ నుండి పారిపోయాడు. ఈ మేరకు హంతకుడు చినింగని కిరణ్ ని గాలించి పట్టుకున్న కీసర సిఐ ఆంజనేయులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చెప్పట్టారు. హత్యకు గురైన కొండపాక శ్రీనివాస్ పరిస్థితి విషమంగా ఉందని తెలియజేశారు.

## డ్వాక్రా భవనం,స్టోరేజ్ గోదాం నిర్మాణానికి స్థలాన్ని కేటాయించండి

★ తహసీల్దార్ కు వినతి పత్రం అందించిన సర్పంచ్ శాంతి తులసిరామ్ నాయక్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 08)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా నిర్మించ తలపెట్టిన డ్వాక్రా భవనం, రైతులకోసం స్టోరేజ్ గోదాంల నిర్మణాలకు ప్రభుత్వ భూములను కేటాయించాలని కోరుతూ పటేల్ చెర్వు తండా సర్పంచ్ శాంతి తులసిరామ్ నాయక్ ఆధ్వర్యంలో గిరిజన ప్రజలు గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మనోహర్ చక్రవర్తిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శాంతి తులసిరామ్ మాట్లాడుతూ... గ్రామ పంచాయతీ పరిధిలో భూమి లేనందున మహిళలకు , రైతులకు ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ భూమిని కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అశోక్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు తులసీరామ్ నాయక్, వార్డు సభ్యుడు సురేష్, పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి - కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి

ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 08) నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ లోని ఆయన స్వగృహంలో ఆర్ డబ్ల్యూఎస్, పంచాయితీ రాజ్, రోడ్లు భవనాల శాఖ అధికారులు డిఈ, ఏఈ లతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష చేశారు. పనులు త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో డి ఈ లు నాగలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, శ్రీనివాస్, మోహన్ రెడ్డి, ఏ ఈ లు కృష్ణయ్య, పరమేష్, అభిషేక్, సాయికిరణ్, విజయ్, శ్రావ్య, ధీరజ్ తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే ఫ్యూచర్ సిటీ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన సుధీర్ బాబును మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు ఈ సందర్భంగా ఆమనగల్లు ఏసీపీ కార్యాలయాన్ని మహేశ్వరం డిసిపి పరిధిలో కలపాలని కోరారు. కడ్తాల్ పోలీస్ స్టేషన్ ను ఆమనగల్లు ఏసీపీ పరిధిలోకి తీసుకురావాలని ఆయనకు వినతిపత్రం అందించి కోరారు.





# బిఆర్ఎస్ పార్టీ మీకు ఎల్లవేళలా అండగా ఉంటుంది

★ మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మోమిన్ పేట్ మేజర్ న్యూస్ (జనవరి 08): బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు సర్పంచ్లుగా గెలిచిన వారికి ప్రభుత్వం నిధులు రాకుండా చేస్తే తమ దృష్టికి తీసుకురావాలని మాజీ మంత్రి మహేశ్వరి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు. గురువారం మోమినిపేట మండల కేంద్రంలోని ఏజేఆర్ ఫంక్షన్ హాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఉపసర్పంచ్ లకు వార్డు సభ్యులకు, ఏర్పాటుచేసిన సన్మాన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా విచ్చేసి సన్మానించారు, అనంతరం ఆమెమాట్లాడుతూ, పార్టీ మీకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది అలాగే వికారాబాద్ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, అండగా ఉంటారని మీరు అధైర్య పడవద్దు అని ఆమె భరోసా ఇచ్చారు. గతంలో కెసిఆర్ ముఖ్యమంత్రి అమలు చేసిన పనులు సక్రమంగా చేయండి అప్పుడే మిమ్మల్ని ప్రజలు గుర్తించుకుంటారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలో కరెంటు ఎప్పుడు పోతుందో ఎప్పుడు వస్తుందో తెలివని పరిస్థితి ఉందని, కాంగ్రెస్ ప్రభుత్వం పై దున్నపోతు మీద వర్షం కురిసినట్లు ఉన్నది అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ ఆయంలో 24 గంటలు కరెంటు ఉండేదని, ప్రస్తుతము అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ రోజే జనరేటర్ పెట్టుకున్న పరిస్థితులు ఉన్నాయన్నారు. సర్పంచ్ పదవి అనేది చాలా పవర్ఫుల్ పదవి గ్రామంలోఏ కార్యక్రమం జరిగినా, సర్పంచి లేనిది జరగదని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ ఆయాయంలో ఎలాంటి అక్రమ కేసులు పెట్టలేదని అట్లా పెట్టాలనుకుంటే ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోజు ప్రజల్లో తిరిగి ఉండేవాడు కాదు అన్నారు. మీ పైన తప్పుడు కేసులు బనాయి ఇస్తే తమ దృష్టికి తేవాలని వారికి అండగా న్యాయవాదులు నాగేందర్ గౌడ్ శుభ్రత పటేల్ అండగా ఉంటారని, ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఈ డబ్ల్యు ఐ డి సి మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్, బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ మాజీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో సర్పంచ్ల సంఘం అధ్యక్షులు నరసింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు డబ్బని వెంకట్ ఆయా గ్రామాల నాయకులు ఉప సర్పంచులు వార్డు సభ్యులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గడువు దగ్గర పడుతున్నా...

- నేటికి అందని పంచాయతి ఎన్నికల వ్యయపత్రాలు
- ఈ నెల 20లోపు అంద చేయాలని అధికారుల వినతి
- గతంలో సుమారు వందకు పైగ లెక్క చెప్పని వార్డు సభ్యుల తొలగింపు
- గత పరిస్థితి తెచ్చుకోవద్దని తెలియచేస్తున్న అధికారులు

పెద్దేముల్,మేజర్ న్యూస్ (జనవరి 08): మొదటి విడుత గ్రామ పంచాయతి ఎన్నికలు ముగిసి సుమారు నెల రోజులు అవుతున్న నేటికి సర్పంచ్‌లు, వార్డు సభ్యులు ఎన్నికల వ్యయాన్ని పూర్తి స్థాయిలో అధికారులకు సమర్పించలేదు. ఎన్నికలు ముగిసిన వెంటనే ఎన్నికల వ్యయపత్రాలు సమర్పించాల్సి ఉంది. గడువు దగ్గర పుడుతున్నా గడువులోగా అందరు సమర్పిస్తారా , లేక వేటుకు గురవుతారా అనే సందేహాలు వినిపిస్తున్నాయి.గతంలో గ్రామ పంచాయతి ఎన్నికల వ్యయాన్ని సమయానికి అధికారులకు అందచేయక సుమారు 100 మందికి పైగ వార్డు సభ్యులపై వేటు పడిన విషయమం అందరికి తెలసిందే.ప్రస్తుతం పెద్దేముల్ మండలంలో 38 గ్రామ పంచాయతీలు ఉన్నాయి.మొదటి విడుతలో గత నెల 11న పంచాయతి ఎన్నికలు నిర్వహించగా సర్పంచ్ పంచాయతి పదవి కోసం 105 మంది పోటి పడ్డారు.308 వార్డులకు గాను 720 మంది వార్డు సభ్యులు పోటి చేశారు. వీరు అంత ఎన్నికల్లో ఖర్చు పెట్టిన వ్యయాన్ని అధికారులకు సమర్పించాల్సి ఉంది.కాని నేటి వరకు పూర్తి స్థాయిల్లో సర్పంచ్, వార్డు సభ్యులు వ్యయాలను చూయించ లేదు.పంచాయతి ఎన్నికల్లో సర్పంచ్, వార్డు సభ్యులు ఖర్చు పెట్టిన వ్యయం పక్కగా ఉన్నాయా లేదా?అని సంబందిత అధికారులు క్షుణంగా పరిశీలన చేసిన తరువాత ఆన్‌లైన్‌లో పూర్తి వివరాలను నమోదు చేసేందుకు ఈ నెల 25 వరకు గడువు ఉంది. కాని అధికారులు మాత్రం ఈ నెల



20 వరకు సర్పంచ్, వార్డు సభ్యులు పూర్తి వివరాలు అందచేయాలని కోరారు.కాని పెద్దేముల్ మండలంలోని 38 గ్రామ పంచాయతీలల్లో ఒక్క పంచాయతి కూడ సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యుల లెక్కలు అప్ప చెప్పలేదని పంచాయతి ఎన్నికల వ్యయాలను లెక్కించే ఎక్స్ పెండిచర్ అధికారి సవిత పేర్కొన్నారు. మండలంలోని 38 గ్రామ పంచాయతీలకు 33 మంది సర్పంచ్‌లు వ్యయాలను అందచేసినప్పటికి, వారి వార్డు సభ్యులు మాత్రం ఎన్నికల వ్యయపత్రాలను అందచేయలేదని అధికారులు తెలియచేశారు.ప్రతి నిత్యం ఆయా గ్రామాల పంచాయతి కార్యదర్శులు సూచిస్తున్న ఇంక చాల మంది వార్డు సభ్యులు , మరి కొంత మంది సర్పంచ్‌లు లెక్కలు ఇవ్వలేదని అన్నారు.ఈ నెల 20 లోగు అన్ని గ్రామాల సర్పంచ్‌లతో పాటు వార్డు సభ్యులు గడువులోగ ఎన్నికల వ్యయాలను అందచేస్తే, ఈ నెల 25న ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందని అధికారులు తెలియచేశారు.గతంలో లెక్కలు ఇవ్వని వార్డు సభ్యులను తొలగించడం జరిగిందని అధికారులు గుర్తు చేశారు.

## యూరియా సరఫరాలో అపోహాలు నమ్మొద్దు : ఏడీఏ సురేష్‌బాబు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 8) : రైతులు యూరియా లభ్యతపై అపోహాలు నమ్మొద్దని చేవెళ్ల వ్యవసాయ సంచాలకులు సురేష్‌బాబు అన్నారు. గురువారం చేవెళ్లలోని రైతు వేధికలో విత్తనాలు, ఎరువులు, పురుగు మందుల లైసెన్స్ కలిగిన డీలర్లకు యూరియాపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యూరియా సరఫరాపై రైతులు అపోహాలు నమ్మొద్దని, ప్రభుత్వం నుంచి సకాలంలో యూరియా సరఫరా జరుగుతుందన్నారు. మండలంలోని అధీకృత డీలర్ల వద్ద రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉంటుందన్నారు. పంట అవసరాన్ని బట్టి యూరియాను వినియోగించుకోవాలని, అధిక మొత్తంలో వాడితే నేల సారవంతత తగ్గడమే కాకుండా పంట దిగుబడులపై ప్రతికూల ప్రభావం పడుతుందన్నారు. ఈసమావేశంలో మండల వ్యవసాయ అధికారి శంకర్‌లాల్, విస్తారణాధికార్లు రమ్య, మౌనిక, ప్రతిభ తదితరులు ఉన్నారు.




## ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ని కలిసిన స్థానిక తెలంగాణ ఉద్యమకారులు..



ఫరూఖ్‌నగర్,మేజర్‌న్యూస్( జనవరి 08 ):షాద్‌నగర్ నియోజకవర్గ తెలంగాణ ఉద్యమకారులు గురువారం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌ను కలిశారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉద్యమకారుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మాజీ జడ్పీటీసీ వెంకట్‌రారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యేని ప్రత్యేకంగా కలిశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో తెలంగాణ ఉద్యమకారుల గూర్చి సభలో మాట్లాడడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యేని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. గత పదేండ్లుగా ఉద్యమపార్టీగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యమకారులను కనీసం గుర్తించలేదని ఆవేధన వ్యక్తం చేశారు. ఉద్యమ సమయంలో ఎన్నో అవమానాలను కష్టాలను ఎదుర్కొని రాష్ట్రాన్ని సాధించుకున్నాం కానీ కేసీఆర్ ముఖ్యమంత్రిగా గద్దెనెక్కి కనీసం ఉద్యమకారులను గౌరవించలేదని అసహనీన్ని వ్యక్తం చేశారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీ ఉద్యమకారులను గుర్తిస్తూ సంక్షేమానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారని ఇది ఉద్యమకారులకు నిజమైన గౌరవాన్ని కల్పించిందని సంతోషం వ్యక్తం చేశారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని కాంక్షించే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, సోనియాగాంధీ అధికారం కోసం అధిపత్యం కోసం కాకుండా ప్రజల తెలంగాణ రాష్ట్ర ఆకాంక్షలను, అమరుల త్యాగాలను చూసి చలించి ప్రత్యేక రాష్ట్రాని ఇచ్చారని ఎమ్మెల్యే గుర్తు చేశారు. ఉద్యమ నాయకుడిగా సహచర ఉద్యమకారులను విస్మరించారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మె సత్తయ్య, జాంగారి రవి, నర్సింలు,రవూఫ్, గాదే సుధాకర్, రవికుమార్‌గౌడ్, పాండురంగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కడ్తాల్‌లో గొర్రెలు, మేకలకు మసూచి టీకా పంపిణీ



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 08): కడ్తాల్ గ్రామపంచాయతిలో గురువారం పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు మసూచి టీకాలు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పశువైద్యులు భానునాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ రాయికంటి బిక్షపతి, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ మధుసూధన్‌లు ముఖ్య అతిధులుగా హాజరై టీకా పంపిణీ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ బిక్షపతి మాట్లాడుతూ గొర్రెలు, మేకల్లో సోకే మసూచిని నివారించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పశుసంవర్ధకశాఖ ద్వారా ఉచితంగా టీకా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని గొర్రెలు, మేకల పెంపకందారులంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈసందర్భంగా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో 9మంది జీవాల పెంపకందారులకు చెందిన 776 గొర్రెలు, 172 మేకలకు మసూచి టీకాలు పంపిణీ చేసినట్లు పశువైద్యులు భానునాయక్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గొర్రెల సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్, వార్డు సభ్యులు, జీవాల పెంపకందారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

**★ మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ ★ సర్పంచ్ చంద్రభూపాల్ రావు**



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 08): కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కుటుంబాలకు ఆపత్కాలంలో అండగా ఉంటామని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బిఎస్ ఆంజనేయులు ముదిరాజ్, ముజాహిద్ పూర్ సర్పంచ్ దేశముఖ్ చంద్రభూపాల్ రావు అన్నారు. గురువారం కుల్కచర్ల మండల పరిధిలోనిముజాహిద్ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు డప్పు శ్రీనివాస్ నాయనమ్మ మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న వారు బాధిత కుటుంబాన్ని పరామర్శించి అంత్యక్రియల నిమిత్తం 10వేల 700వందల రూపాయలను గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ కలిసి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొల్లా అరుణ భీమయ్య, వార్డు సభ్యులు బోయిని కృష్ణయ్య, షర్ఫోద్దీన్, చెక్క సర్దార్ మియా, దండు బాలరాజ్, వీరపురం నిర్మలమ్మ, పడగల భాస్కర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండా బాలకృష్ణయ్య, ఉప్పు సోమలింగం, ఎండి మోహిన్, పడగల బాలయ్య, చెక్క యూసుఫ్, దాసరి అంజి, బ్యాగరి శ్రీనివాస్, తలారి జనార్ధన్, పడగల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలి

**★ చేల్లాపూర్ సర్పంచ్ గంగాపురం శకుంతల కేశవులు**

కుల్కచర్ల, మేజర్ న్యూస్ (జనవరి 08): విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని సర్పంచ్ గంగాపురం శకుంతల కేశవులు అన్నారు. గురువారం మండల పరిధిలోని చేల్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తుందన్నారు. విద్యార్థులకు ఎలాంటి లోటు లేకుండా నాణ్యమైన భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దానగాళ్ల ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# గీతంలో సంక్రాంతి సంబరాలు..

## సంప్రదాయాల సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రదర్శించిన విద్యార్థులు



హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి హైదరాబాదులోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో గురువారం సంక్రాంతి సంబరాలను ఉల్లాసంగా, ఉత్సాహంగా నిర్వహించారు. మన దేశ గొప్ప వ్యవసాయ వారసత్వాన్ని ఈ వేడుకలు ప్రతిబింబించాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణల సంక్రాంతి సంప్రదాయాల సాంస్కృతిక గొప్పతనాన్ని ప్రదర్శించాయి. మొత్తంమీద పంటల వేడుక యొక్క రంగులు, సంప్రదాయాలు పండుగ స్ఫూర్తిని సజీవంగా నిలిపాయి. పలు విభాగాల విద్యార్థులు, అధ్యాపకుల మధ్య ఐక్యత, సామరస్యాన్ని సూచిస్తూ భోగి మంటల ను వెలిగించడంతో ఈ కార్యక్రమం ప్రారంభమైంది. గొబ్బెమ్మలతో అలంకరించిన సాంప్రదాయ రంగోలి (ముగ్గు) డిజైన్లు, గాలిపటాలు ఎగురవేయడం, సంప్రదాయ దుస్తులలో విద్యార్థులు చేసిన ఆకర్షణీయమైన జానపద, శాస్త్రీయ నృత్య ప్రదర్శనలతో ప్రాంగణమంతా ఉత్సాహభరితమైన సాంస్కృతిక ప్రదేశంగా మారింది. ఈ వేడుకలలో ముఖ్యాంశాలలో ఒకటి, వ్యవసాయంలో రైతుకు అండదండలుగా నిలిచే పశు వుల పట్ల కృతజ్ఞతను సూచించే తెలుగు రాష్ట్రాల విలక్షణమైన సంక్రాంతి ఆచారమైన సాంప్రదాయ గంగిరెద్దులు, పండుగ శోభను మరింత ఇనుమడింపజేశాయి. నేటి యువతకు పురాతన పంటల సంప్రదాయాలను పరిచయం చేయడానికి గాను ఎడ్ల బండి సవారీలు కూడా నిర్వహించారు.

అరటి ఆకులపై వడ్డించే సాంప్రదాయ బంతి భోజనం, దీనికి అదనంగా చెరుకు రసం ఈ వేడుకలలో కీలక ఆకర్షణగా నిలిచాయి. గీతంలోని ఇంజనీరింగ్, మేనేజ్ మెంట్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యూమానిటీస్.. ఇలా అన్ని విభాగాల విద్యార్థులంతా ఉత్సాహంగా పాల్గొని, పండుగ అనుభవాన్ని మరుపురాని జ్ఞాపకంగా పదిలం చేసుకున్నారు.తెలుగు సంస్కృతి సారాన్ని ప్రతిబింబించే శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఆహూతులను అలరించాయి. ఉల్లాసభరితమైన సాంస్కృతిక ప్రదర్శనలు ప్రాంగణ వాతావరణాన్ని ఉత్సాహభరితంగా మార్చాయి. సాంస్కృతిక వారసత్వాన్ని కాపాడటానికి, సమగ్ర ప్రాంగణ వాతావరణాన్ని ప్రోత్సహించడంలో గీతం యొక్క నిబద్ధతను ఈ వేడుకలు పునరుద్ఘాటించాయి. ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టరేట్ పర్యవేక్షణలో, విద్యార్థి క్లబ్ అన్వేషణ ఈ సంక్రాంతి సంబరాలను నిర్వహించింది.

# సిపిఐ 100 సంవత్సరాల చరిత్ర మహోన్నతమైనది

**- సిపిఐ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ.టి. నరసింహ**

హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :సిపిఐ 100 సంవత్సరాల చరిత్ర మహోన్నతమైనదని పార్టీ తెలంగాణ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ టి నరసింహ అన్నారు.అసమానత, దోపిడీ, మతతత్వం, కార్పొరేట్-ఫాసిస్ట్ పాలనకు వ్యతిరేకంగా పోరాటాలను తీవ్రతరం చేయాలనీ పిలుపునిచ్చారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించే జనసేవాదళ్ భారీ కవాతు పురస్కరించుకొని హైదరాబాద్, నారాయణగూడ లో గురువారం సిపిఐ జనసేవ దళ్ శిక్షణ కార్యక్రమాన్ని ఈ.టి. నరసింహ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. అనంతరం ప్రసంగిస్తూ వలసవాద వ్యతిరేక ప్రతిఘటన, రాజీలేని కార్మికులు మరియు రైతుల పోరాటాల ద్వారా నిర్మించబడ్డ సిపిఐ 100 సంవత్సరాల చరిత్ర మహోన్నతమైనదని తెలిపారు. సిపిఐ శతాబ్ది ముగింపు సందర్భంగా ఈ నెల18 న ఖమ్మం నగరంలో లక్షలాదిమందితో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలనీ ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఎస్. ఛాయాదేవి, హైదరాబాద్ జిల్లా కార్యదర్శి బి. స్టాలిన్, సహాయ కార్యదర్శి కమతం యాదగిరి, కార్యవర్గ సభ్యులు నిర్లేకంటి శ్రీకాంత్, కంపల్లి శ్రీనివాస్, షంషుద్దీన్, జిల్లా సమితి శక్రి భాయ్, ఆరుట్ల రాజ్ కుమార్, జనసేవాదళ్ శిక్షకులు మేకల శ్రీనివాస్, మరుపాక అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పండుగకు ఊరెళ్తున్నారా.. జాగ్రత్త!

- విలువైన వస్తువులు బ్యాంకు లాకర్లలో భద్రపరచాలి
- చైనా మాంజా వాడితే కఠిన చర్యలు: సిఐ శ్రీనాథ్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 08):సంక్రాంతి పండుగను పురస్కరించుకొని సొంతూర్లకు వెళ్లే ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శామీర్‌పేట సీఐ శ్రీనాథ్ సూచించారు. పండుగ సెలవుల సమయంలో ఇళ్లకు తాళాలు వేసి వెళ్లేముందు తప్పనిసరిగా స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని గురువారం తెలిపారు.ఇళ్లలో విలువైన వస్తువులు ఉంచకుండా బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని సూచించారు. సంక్రాంతి పండుగ దృష్ట్యా చోరీలను నియంత్రించేందుకు పోలీస్ శాఖ అన్ని ముందస్తు చర్యలు చేపట్టిందని, ప్రజలు చిన్నపాటి జాగ్రత్తలు పాటిస్తే చోరీలు, ఇతర అనవసర ఘటనలను నివారించవచ్చని పేర్కొన్నారు. పండుగను ప్రశాంత వాతావరణంలో, సురక్షితంగా జరుపుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.చైనా మాంజా పూర్తిగా నిషేధం..: చైనా మాంజా విక్రయించినా, కొనుగోలు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ శ్రీనాథ్ హెచ్చరించారు. రహదారులపై వాహనదారులకు చైనా మాంజా తగిలి ప్రమాదాలు జరిగే అవకాశముందని, ప్రాణహానికీ దారితీయవచ్చని తెలిపారు. ప్రజలందరూ సాధారణ దారంతోనే పతంగులు ఎగరవేయాలని సూచించారు.పండుగ వేళ భద్రతకు ప్రాధాన్యం ఇచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

# ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికి అండగా ఉంటా

**★ వంగ వెంకటరమణా రెడ్డి ★ ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే లబ్ధిదారులకు ఆర్థిక భరోసా**



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 08): మూడు చింతలపల్లి మున్సిపాలిటీలో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి లబ్ధిదారులకు తన వంతు సహాయ?సహకారాలు అందిస్తానని మూడు చింతలపల్లి మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంగ వెంకటరమణారెడ్డి తెలిపారు.గురువారం మూడు చింతలపల్లి మున్సిపాలిటీ కేంద్రంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు మహంకాళి ఆంజనేయులు చారి, జయలక్ష్మికి మంజూరైన ఇంటి నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమాన్ని ఆయన నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మూడు చింతలపల్లిలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా నిర్మాణ పనులు ప్రారంభించలేకపోతున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. స్వయంగా లబ్ధిదారులతో మాట్లాడి పరిస్థితిని తెలుసుకున్న అనంతరం, గ్రామంలోని ఐదు ఇందిరమ్మ ఇండ్లను దత్తత తీసుకొని ప్రతి ఇంటికి లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందించి పనులు ప్రారంభించేందుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు.మూడు చింతలపల్లి మున్సిపాలిటీ పరిధిలో ఎవరు ఆపదలో ఉన్నా తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు రాజేంద్రప్రసాద్ గౌడ్, వేణుగోపాలరావు, కాంగ్రెస్ నాయకులు సదాశివారెడ్డి, జెర్రిపోతుల నర్సిములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



చౌడాపూర్, మేజర్ న్యూస్ (జనవరి 08): చౌడపూర్ మండల పరిధిలోని వీరాపూర్ గ్రామ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు కిష్టయ్య ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వివిధ హోదాలలో స్వయం పరిపాలన దినోత్సవం లో పాల్గొన్న విద్యార్థులు వారి యొక్క లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఇదే విధంగా స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో గొప్ప స్థాయికి ఎదుగుతామని పలువురు విద్యార్థిని,విద్యార్థులు అన్నారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు జంగమ్మ,గ్రామ సర్పంచ్ మధుసూదన్ రెడ్డి,ఉప సర్పంచ్ గాలి అమృత,గ్రామపంచాయతీ కార్యదర్శి చందు, ఉపాధ్యాయులు ప్రసాద్,మహేందర్,సునిత, నరేష్,గ్రామ ప్రజలు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజలో పాల్గొన్న పట్నం అవినాష్ రెడ్డి

షాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 08) షాబాద్ మండల పరిధిలోని మిద్దెంగూడ గ్రామంలో గురువారం నిర్వహించిన అయ్యప్ప స్వాముల ఇరుముడి పూజా కార్యక్రమంలో షాబాద్ మాజీ జెడ్పిటిసి,బిఆర్ఎస్ యువ నాయకుడు పట్నం అవినాష్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలోని శివాలయం నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పర్వేద నర్సింలు, సహకార సంఘం మాజీ చైర్మన్ చల్లా శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ కుర్వ జయమ్మ సుదర్శన్, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలతో మమేకంగా ఉండాలి :ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 8) : ప్రజలతో మమ్మేకంగా ఉండి ప్రజా సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే కాలె యాదయ్య సర్పంచులకు సూచించారు. చేవెళ్ల మండల సర్పంచుల సంఘం నూతన కమిటీ సభ్యులను సన్మానించి అభినందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కొత్తగా గెలిచిన సర్పంచులు గ్రామాల్లోని ప్రతి వార్డుల్లో తిరిగి ప్రజాసమస్యలు తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. పేదల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటే ప్రజలు గుర్తిస్తారని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో ఏ వార్డుల్లో సమస్యలు పరిష్కరించాలని గ్రామస్థులు, వార్డు సభ్యులతో చర్చించుకోవాలని సూచించారు. ప్రజలతో మమ్మేకంగా ఉండి ప్రజల సమస్యలు మన సమస్యగా తీర్చాలన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహకారంతో నియోజకవర్గానికి పెద్ద ఎత్తున్న నిధులు తీసుకొచ్చి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఈనెల 12న నియోజకవర్గంలోని సర్పంచులకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు.అనంతరం నూతనంగా ఎన్నికైన మండల సర్పంచుల అధ్యక్షులు లొంక శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ.... సర్పంచుల సమస్యల పరిష్కారానికి తనవంతుగా కృషి చేస్తానని, గ్రామాలాభివృద్ధికి సర్పంచులకు నిధులు మంజూరు అయ్యేలా ఎమ్మెల్యే కాలె యాదయ్య సహకారంతో కృషి చేస్తానన్నారు. నాపై నమ్మకంతో అధ్యక్షపదవి ఇచ్చిన పెద్దలకు రుణపడి ఉంటానని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అందరిని కలుపుకుని పనిచేస్తానన్నారు. ఈ పదవి నాకు మరింత బాధ్యత పెంచిందన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర పొలూష్యన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యానారాయణరెడ్డి, మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు లొంక శ్రీనివాస్‌గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సోసైటి మాజీ చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, పంచాయతీ ఛాంబర్ జిల్లా గౌరవ అధ్యక్షులు రెడ్డిశెట్టి మధుసూదన్‌గుప్తా, మండల అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు బి.శ్రీనివాస్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ గడ్డమీది పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, కుమ్మెర ఉపసర్పంచ్ పాండుగౌడ్, సీనియర్ నాయకులు జనార్ధన్‌రెడ్డి, బల్వంత్‌రెడ్డి, చేవెళ్ల సోసైటి మాజీ డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచులు దావల్గారి గోపాల్‌రెడ్డి, జహంగీర్, పడాల ప్రభాకర్, నాయకులు ఆయా మండలాల సర్పంచులు తదితరులు ఉన్నారు.



గొల్లపల్లి సర్పంచ్ లొంక శ్రీనివాస్ గౌడ్

## చేవెళ్ల మండల సర్పంచుల సంఘం నూతన కమిటీ

చేవెళ్ల మండల నూతన సర్పంచుల సంఘం అధ్యక్షులుగా లొంక శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా లావణ్యారాజశేఖర్, పులమామిడి ఆశోక్, మానీలనరహారిరెడ్డి, రాములు, ప్రధాన కార్యదర్శి నక్క బుచ్చిరెడ్డి, కార్యదర్శి మహిపాల్‌రెడ్డి, గౌడిచర్ల శ్రీనివాస్, సింధూర వెంకటేష్, సంయుక్త కార్యదర్శిగా అనురాధవెంకటేశ్, బుచ్చయ్య, చెవుల నిర్మలనర్సింలు, లావణ్యయాదయ్యలను ఎన్నుకున్నారు.

## గ్రామాల అభివృద్ధికి సర్పంచులు పాటుపడాలి : ఎంపీడీవో కుసుమ మాధురి





ఆమనగల్లు, మేజర్ న్యూస్ (జనవరి 08) గ్రామాల అభివృద్ధికి ప్రతి సర్పంచ్ పాటు పడి కృషి చేయాలని ఎంపీడీవో కుసుమ మాధురి సూచించారు. గురువారం ఆమె ఆమనగల్లు మండలంలోని రాంనుంతల గ్రామంలో సర్పంచ్ శ్రీను అధ్యక్షతన పలు అభివృద్ధి కార్యక్రమాలను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పెద్ద తండాలో బోరు మోటర్, పైప్ లైన్ నిర్మాణం పనులను, మైనర్ ఇరిగేషన్ బోర్ సర్వే, నర్సరీ నిర్వహణ ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం నూతన గ్రామపంచాయతీ భవనాన్ని ఆమె సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వీధి దీపాలను గ్రామపంచాయతీలు కొనుగోలు చేసి అవసరం ఉన్నచోట అమర్చాలని సూచించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి బాల మల్లేష్, ఫీల్డ్ అసిస్టెంట్ లాలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈనెల 11న కాంగ్రెస్ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌ల సత్కార కార్యక్రమం

▶▶ ఎమ్మెల్యే కసిరెడ్డి బిజీ షెడ్యూల్ కారణంగా ఈనెల 10కి బదులుగా 11న సత్కార కార్యక్రమం ▶▶ మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ శ్రేణులంతా గుర్తించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : వివరాలు వెల్లడించిన మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి

మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 08): మాడ్గుల మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 10న కాంగ్రెస్ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు నిర్వహించతలపెట్టిన సత్కార కార్యక్రమాన్ని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి బిజీ షెడ్యూల్ కారణంగా ఈనెల 11న ఆదివారం రోజుకు వాయిదా వేయడం జరిగిందని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయమార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. మాడ్గుల వాసవీఫంక్షన్‌హాల్లో ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డిలు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని, ఈ సందర్భంగా గతనెల 17న జరిగిన గ్రామంచాయతి ఎన్నికల్లో కాంగ్రెస్ మద్ధతుతో గెలుపొందిన మాడ్గుల మండలంలోని కాంగ్రెస్ సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లకు ముఖ్య అతిధులు సత్కరించనున్నట్లు తెలిపారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, కాంగ్రెస్ సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ శ్రేణులంతా గుర్తించి ఈనెల 11న నిర్వహించే సత్కార కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ అధ్యక్షులు బికెఆర్ కోరారు.



# ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి

## జూనియర్ సివిల్ జడ్జ్ స్వరూప కాటం




ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 08)ట్రాఫిక్ నిబంధనలను ప్రతి ఒక్కరు పాటించి ప్రమాదాలను నివారించాలని ఆమనగల్లు జూనియర్ సివిల్ జడ్జ స్వరూప కాటం చెప్పారు. జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా గురువారం ఆమనగల్లులో డిస్ట్రిక్ట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే వారందరూ విధిగా హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారితో పాటు అందులో ప్రయాణించే వారు సైతం తమ సీటు బెల్టులను ధరించాలన్నారు. రోడ్డు మలుపుల వద్ద వాహనాలను నెమ్మదిగా నడపాలని,మద్యం సేవించి వాహనాలను నడప రాదని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా అంబులెన్స్ కు దారి ఇవ్వాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ కార్తీక్, స్టేట్ లీగల్ సెల్ సర్వీస్ అథారిటీ పి ఎల్ వి డిఎల్ ఎస్ ఏ బాల్ రెడ్డి, సంజీవ, బార్ అసోసియేషన్ అధ్యక్షులు అండేకర్ యాదిలాల్, కార్యదర్శి దుడ్డు ఆంజనేయులు, ఉపాధ్యక్షులు ఏర్పుల రామకృష్ణ, కోశాధికారి కొప్పు కృష్ణ, గ్రంథాలయ సెక్రటరీ వసుపుల మల్లేష్, క్రీడా కార్యదర్శి ఏ శేఖర్, సభ్యులు, న్యాయవాదులు మల్లేష్, మధు గౌడ్ ,జగన్ గౌడ్, శివ శంకర్, శ్రీనివాస్, శ్రీశైలం, ఎస్సై వెంకటేష్, ఏఎస్ఐ రామ్ రెడ్డి,కోర్టు సూపరింటెండెంట్ మురళీకృష్ణ, కోర్టు సిబ్బంది శివ, ఉమామహేశ్వర్, రవి కిరణ్, మల్లేష్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తుర్కయంజాల్‌ను సర్కిల్‌గా ప్రకటించి ఎల్బీనగర్ జోనులో కలపాలని బిజెపి నాయకుల రాస్తారోకో





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 08 ) : తుర్కయంజాల్ ను సర్కిల్ గా ప్రకటించి ఎల్బీనగర్ జోన్ లో కలపాలని రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ అన్నారు. గురువారం తుర్కయంజాల్ బీజేపీ అధ్యక్షులు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సాగర్ రహదారిపై తుర్కయంజాల్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు.సుమారు గంటన్నర పాటు నిర్వహించిన ధర్నాతో సాగర్ రహదారిపై మూడు కిలోమీటర్ల వరకు భారీగా ట్రాఫిక్ జాం అయింది. ఈ సందర్భంగా బిజెపి నాయకులు రోడ్డుపై బైఠాయించి భారీ ఎత్తున నిరసన తెలుపుతూ ఓల్డ్ సిటీ వద్దురా రంగారెడ్డి ముద్దు రా అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా బిజెపి అధ్యక్షులు రాజ్ భూపాల్ గౌడ్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లాను ముక్కలుగా చేసి హైదరాబాదులో కలపాలనే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం మానుకోవాలన్నారు. తుర్కయంజాల్ మున్సిపాలిటీని అస్తవ్యస్తం చేస్తూ 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న శంషాబాద్ జోన్ లో విలీనం చేయడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే రాష్ట్ర పభుత్వం స్పందించి తుర్కయంజాల్ ను సర్కిల్ గా ప్రకటించి ఎల్బీనగర్ జోన్ లో కలపాలని డిమాండ్ చేశారు. ప్రజల సమస్యలను పట్టించుకోని స్థానిక ఎమ్మెల్యే వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దాదాపు లక్ష ఓటర్లు ఉన్న తుర్కయంజాల్ ను నాలుగు డివిజన్ లుగా ఏర్పాటు చేయాలన్నారు. అధికారుల అవగాహన లోపంతో 75 వేల ఓటర్ల తో తొర్రూరు డివిజన్ గా, 25 వేల ఓటర్ల తో తుర్కయంజాల్ ను డివిజన్ గా చేసి ఆదిభట్ల సర్కిల్ లో కలపడంతో తుర్కయంజాల్ ప్రజలు తీవ్రంగా అన్యాయానికి గురవుతున్నారన్నారు. జిహెచ్ఎంసి కమిషనర్, స్థానిక ఎమ్మెల్యే, ఇతర అధికారులకు వినతి పత్రాలు అందజేసిన ఫలితం లేదన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తుర్కయంజాల్ ను సర్కిల్ చేస్తూ జీవో జారీ చేసి ఎల్బీనగర్ జోన్ లో కలపాలని, లేదంటే రాబోయే రోజుల్లో నిరసనలు ఉధృతం చేస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కొంద్రు పురుషోత్తం, తూళ్ళ నరసింహ గౌడ్, కొత్త రాంరెడ్డి, నోముల కార్తిక్, కరాడి శ్రీలత అనిల్ కుమార్, మల్లెల ప్రేమ్ సాయి, భరత్ రెడ్డి, విశాల్ గౌడ్, పల్స సాయి కుమార్, మైలారం బాబు, దార వెంకటేశ్, దాసు, నందగిరి సురేష్ గౌడ్, నందగిరి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎంఐఎం (ఇంక్విలాబ్) పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా మహమ్మద్ ఖాజా

హిమాయత్ నగర్ ,మేజర్ న్యూస్ : ఏఐ ఎంఐఎం (ఇంక్విలాబ్) పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా మహమ్మద్ ఖాజాను నియమిస్తున్నట్లుగా జాతీయ అధ్యక్షుడు ఖవి అబ్బాసి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు నియామక పత్రం అందజేశారు. గురువారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో జరిగిన మీడియా సమావేశంలో జాతీయ అధ్యక్షుడు మాట్లాడుతూ, ప్రస్తుతము ఉన్న పార్టీలకు భిన్నంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా తమ పార్టీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పైసా తీసుకోకుండా భవిష్యత్తు ఎన్నికల్లో పోటీ చేసేవారు తమ పార్టీలో చేరాలని పిలుపునిచ్చారు. రానున్న జిహెచ్ఎంసి ఎన్నికల్లో 300 డివిజన్లో అభ్యర్థులను నిలుపుతున్నట్లు స్పష్టం చేశారు.

# రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలి : కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్

మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించడం తప్పని సరి అని గౌతం నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ అన్నారు. గురువారం సంజయ్ నగర్ నుండి సత్యనారాయ ణ కేఫ్ కు వెళ్లే మార్గంలో రూ 13 లక్షలతో నూతనంగా నిర్మించనున్న రోడ్డు నిర్మాణ పనులకు ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ ప్రధాన రహదారి నిర్మాణ పనులో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచిం చారు. డివిజన్ లోని అన్ని కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు తాను ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు చెప్పారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సహకారంతో డివిజన్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు వెళుతున్నానని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఏఈ దివ్యజ్యోతి, నాయకులు మేకల రాముయాదవ్, తదితరులు పాల్గొన్నారు

# మాకు వచ్చు మాటలు కానీ విజ్ఞత అడ్డు వస్తోంది...

▶▶ పిచ్చి మాటలు మానుకోండి... రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డిలను తిడితే ఊరుకోం... ▶▶ మీ పాలనలో చేసిన ఆరాచకాలే మిమల్ని ఫాంహౌజ్‌లో పండబెట్టాయి... ▶▶ షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ....





షాద్‌నగర్,మేజర్‌న్యూస్ ( జనవరి 08 ) : మాటలు మాకు వచ్చు కానీ విజ్ఞత అడ్డు వస్తోంది అని తమ నాయకులను ఇష్టాను సారంగ తిడితే ఊరుకునేది లేదని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ బిఆర్ఎస్ నాయకులను హెచ్చరించారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. బిఆర్ఎస్ నేతలు దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారు అని, బీఆర్ఎస్ నేతలకు ఇంకా ఆహంకారం తగ్గలేదని, అధికారం లేదనే అక్కస్సుతో నీచమైన భాషను వాడుతున్నారు అని సభ్యసమాజం తలదించుకునే విధంగా తమ అగ్రనేత రాహుల్‌గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలపై నోరు పారేసుకుంటున్నారు అని అగ్రహం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు తాగుబోతుల్లా మాట్లాడుతున్నారు అని, కేటీఆర్ అయితే తెలంగాణ కేఏపాల్‌లా మారాడు అని విమర్శించారు. బిఆర్ఎస్ నాయకుల మాటలు చేతలు రాష్ట్ర ప్రజలు రాజకీయాలు అంటేనే అస్యహించుకునే పరిస్థితిని తీసుకొచ్చారు అని మండిపడ్డారు. ఉద్యమ పార్టీ పేరుతో వచ్చి ఉద్యోగులు, కార్మికులు, జర్నలిస్టులు , విద్యార్థులు సబ్బండ వర్గాల సహకారంతో ఉద్యమం చేసి అధికారంలోకి వచ్చాక తామే సాధించామని చెప్పుకొన్నారని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నాటి టిడిపి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు మంత్రి పదవి ఇవ్వలేదనే అక్కసుతో తెలంగాణ ప్రజల సెంటిమెంట్‌తో రాజకీయం చేశారని ఆరోపించారు. ఎందరో అమరుల త్యాగాలతో రాష్ట్ర సాదన అనంతరం అధికారంలోకి వచ్చాక కుటుంబ పాలన చేశారని అన్నారు. ఉద్యమాలు చేసిన వారిని కనీసం గుర్తించలేదని అమరులైన వారిని కనీసం స్మరించలేదని అన్నారు. తెలంగాణ సాధనే తన లక్ష్యం అని చెప్పి సాదన తరువాత మాట మర్చి అధికారం యొక్క ధర్పనాన్ని ప్రదర్శించారని అన్నారు. బిఆర్ఎస్ పాలనలో కేసీఆర్, కేటీఆర్ అండ్ టీం చేసిన అవినీతి అక్రమాల గూర్చి నిజం చెబితే బూతులు తప్ప బిఆర్ఎస్ నాయకులకు మరొకటి రాదని అన్నారు. నియోజకవర్గంలో లక్ష్మీదేవిపల్లి ప్రాజెక్టు 90శాతం పూర్తయిందని చెప్పుకున్నారు తీరా అక్కడికి వెళ్లి చూస్తే కనీసం తట్టెడు మట్టికూడ తీయలేదని అన్నారు. తెలంగాణ భాష అంటూ అడ్డమైన బూతులు మాట్లాడి దిగజారారి వ్యవహరిస్తే ఏదో ఒక రోజు మీకే చేటు తె స్తుందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి వచ్చాకే ఆంధ్ర ప్రాంతానికి నీటి తరలింపును ఆపారని అక్కడి మాజీ ముఖ్యమంత్రి వెఎసెస్ జనగ్ ఒపుకున్న విషయాన్ని గుర్తు చేశారు. రోజా వద్ద రోయ్యల పులుసు తిని భీరాలు పలికిన కేసీఆర్ గురించి ప్రజలకు తెలుసని కేటీఆర్, హరీష్‌లు అధికారంలో ఉన్నపుప్డు చేసిన అవనీతి భాగవతాన్ని సాక్షాత్తు ఆ ఇంటి బిడ్డ కవిత బయట పెట్టడం పదేళ్ల వారి అవినీతికి నిదర్శనం అని అన్నారు. ఇకనైన దిగజారుడు స్థాయిని విడిచి పెట్టాలని లేదంటే తగిన గుణపాఠం తపదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ వెంకట్‌రాంరెడ్డి, ఉద్యమకారుల సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మె సత్తయ్య, మంగులాల్‌నాయక్, పాండురంగారెడ్డి, జాంగారీ రవి, జాగాంరీ నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు జర్నలిస్టుల కృతజ్ఞతలు...

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు షాద్‌నగర్ జర్నలిస్టులు కృతజ్ఞతలు తెలిపారు. ఇటీవలి అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సభలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాలు తదితర అంశాలను ప్రస్తావించి ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లిన సందర్భంగా ఎమ్మెల్యేని సీనియర్ జర్నలిస్టులు ఎండీ ఖాజా పాష, ఎల్.మోహన్‌రెడ్డి, రంగనాథ్, జాకీర్, శరత్, రాఘవేందర్‌గౌడ్, శ్రీశైలం, నర్సింహారెడ్డి, భాస్కర్, రమేష్, శివ తదితర స్థానిక జర్నలిస్టులు కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల కంటే ఎక్కువ జర్నలిస్టులు తెలంగాణ ఉద్యమంలో పనిచేశారని, తెలంగాణ ఉధ్యమానకి జర్నలిస్టులే ఆయుదాలు అని, వారి కృషిని ఎన్నటికీ మరవమని, ఏండ్లు కాలంగా ఊరిస్తున్న ఇండ్ల స్థలాల అంశాన్ని త్వరలోనే పరిష్కరిస్తామని మరో సారి ఎమ్మెల్యే జర్నలిస్టులకు హామీ ఇచ్చారు.

## తుర్కయంజాల్ హర్షిత గెస్ట్ హౌస్‌పై ఏహెచ్‌టీ పోలీసుల దాడి ముగ్గురు అరెస్ట్

**-తుర్కయంజాల్ హర్షిత గెస్ట్ హౌస్ పై వనస్థలిపురం ఏ హెచ్ టీ పోలీసుల దాడి.**

**-కమ్మగూడ రోడ్డు జనావాసాల మధ్య ఏళ్ల తరబడి అసంఘీక కార్యక్రమాలు జరుపుతున్నారని స్థానికుల ఆందోళన -ఇద్దరు ఇతర రాష్ట్ర మహిళలను, ఒక సిబ్బందిని అరెస్టు చేసి రిమాండు కు తరలించిన పోలీసులు**




తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 08 ) :తుర్కయంజాల్ డివిజన్ పరిధిలోని కమ్మగూడలో గల హర్షిత గెస్ట్ హౌస్ పై బుధవారం యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ (ఏ హెచ్ టీ) పోలీసులు దాడి చేసి ఇద్దరు ఇతర రాష్ట్ర మహిళలను, గెస్ట్ హౌస్ లో వర్కర్ గా చేసే ఒక సిబ్బందిని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.వనస్థలిపురం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం జన నివాస గృహాల మధ్య హర్షిత గెస్ట్ హౌస్ పేరుతో అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు సమాచారం అందడంతో వనస్థలిపురం ఏ హెచ్ టీ పోలీసులు దాడులు జరిపి ఇద్దరు ఇతర రాష్ట్ర మహిళలను అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.అసాంఘిక కార్యక్రమాలు చేపడుతున్నట్టు సమాచారం ఉన్న హర్షిత గెస్ట్ హౌస్ పై పూర్తి విచారణ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## తెలంగాణ జాగృతి ఉద్యమకారుల సంక్షేమ అధ్యయన కమిటీ



**కమిటీ సభ్యులు, సారథిగా కప్పాటి పాండురంగా రెడ్డి**

కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 08): తెలంగాణ జాగృతి నూతన ప్రాంతీయ రాజకీయ పార్టీగా రూపుదిద్దుకునే దిశగా కీలక అడుగులు వేస్తున్న వేళ పార్టీ ఏర్పాటు నేపథ్యంలో ప్రజల సమస్యల లోతుగా అధ్యయనం చేసేందుకు వ్యవస్థాపక తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సుమారు 30 అంశాలతో అధ్యయన కమిటీల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ నేపథ్యంలో తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై అధ్యయనం చేయడానికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కమిటీలు ఉద్యమ నాయకుడు, తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగ రెడ్డిని సభ్యులుగా, సారథిగా ఎంపిక చేశారు. కమిటీలో పాండురంగారెడ్డికి అనుబంధంగా నానావత్ రాజేష్ నాయక్( ములుగు జిల్లా) బండారు శ్రీనివాస్ గౌడ్ (పెద్దపల్లి జిల్లా) సాలం వీరేందర్ (మేడ్చల్ జిల్లా) సభ్యులుగా ప్రకటించారు. ఈ సందర్భంగా ఉద్యమకారుల సంక్షేమ కమిటీకి నేతృత్వం వహించే అవకాశం వచ్చిన సందర్భంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది నిస్వార్థంగా పని చేశారని, వారి త్యాగాలను వారు పడ్డ కష్టాలను స్మరించుకుంటూ ఉద్యమ కారులకు అండగా నిల నిలబడమే కమిటీ ప్రధాన ఉద్దేశం అని అన్నారు. జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత ఆదేశాల మేరకు దిశా నిర్దేశంతో ఈ కమిటీని నియమించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. కమిటీ ముఖ్య ఉద్దేశాలు క్షేత్రస్థాయిలో ఉద్యమకారుల ప్రస్తుత ఆర్థిక సామాజిక స్థితిగతులను అధ్యయనం చేయడంతో పాటు అనారోగ్యం, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న ఉద్యమకారులను గుర్తించడం జరుగుతుందని పాండురంగారెడ్డి వివరించారు. ఉద్యమ కారులకు అధ్యయన కమిటీ ప్రభుత్వం తరుపున ఎటువంటి సహాయ సహకారాలు అందించవచ్చో పరిశీలించి నివేదిక రూపొందించడం జరుగుతుందని అన్నారు. నిజమైన ఉద్యమకారులకు తగిన గుర్తింపు దక్కేలా చూడడమే ప్రధాన లక్ష్య మన్నారు. ఉద్యమకారుల సంక్షేమానికి తెలంగాణ జాగృతి ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ కమిటీ ద్వారానే వారి సమస్యల పరిష్కారానికి చేస్తామని కప్పాటి తెలిపారు.

## ప్రజా సమస్య గొంతుకగా ముందుకు వెళ్తాం




మణికొండ , మేజర్ న్యూస్ (జనవరి 08): ప్రజా సమస్య గొంతుకగా ముందుకు వెళ్తాం అని మణికొండ బిఆర్ఎస్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని మీ సమస్య మా భాద్యత ప్రజలతో ప్రజల కోసం తలపెట్టిన కార్యక్రమంలో భాగంగా కిర్రా ఎంక్లైవ్, హ్యాపీ కాలనీ పరిసర ప్రాంతాలలో సమస్యలపై అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా స్థానికులు ముగురునీరు పారుదల పైపులు, త్రాగునీరు, డ్రైనేజి, విద్యుత్ లైన్ల పరిస్థితి గురించి తెలియజేశారు. ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కుంబగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, ఉపేంద్రనాథ్‌రెడ్డి, అందె లక్ష్మణ్‌రావు, సంగం శ్రీకాంత్, కిరణ్‌యాలల, షేక్ ఆరిఫ్, సుమనళిని, బిందు, కృపాకర్, అశ్పాక్ ఆలి, బిందు, కృపాకర్, బాలాజీ, రఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇచ్చిన ఇళ్లు పేదలకు హరివిల్లు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి 08):రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందిస్తున్న ఇందిరమ్మ ఇండ్లు హరివిల్లు లాంటిదని జల్ పల్లి కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ అన్నారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి పేదలకు అందించిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా జిహెచ్ఎంసి జల్ పల్లి డివిజన్ శ్రీరామ కాలనీలో నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటిని గురువారం షేక్ జహంగీర్ ప్రారంభించి, గృహప్రవేశం చేసిన కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్రంలో ప్రజా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతుందన్నారు. పేదల సొంతింటి కల సాకారం కావడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి దీవెనలు అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్ పల్లి ఐఎన్టియుసి ప్రెసిడెంట్ నవీన్ గౌడ్, బాబు, బాలాజీ పాల్గొన్నారు.

## బాధిత కుటుబాన్ని పరమార్శించి ఆర్థిక సాయం అందజేసిన మంజులనాయక్



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (జనవరి 08) : మండల పరిది లోని గడ్డమీ దితాండా గ్రామ పంచాయతీకి చెందిన రాత్లావత్ రాజు నాయక్ హైదరాబాద్‌లో తన కుటుంబంతో జీవనం కొన సాగిసుండగా, బుదవారం అకస్మికంగా గుండెపోటు రావడంతో మృతి చెందారు. రాజు మృతదేహాన్ని తన స్వగ్రామం గడ్డమీదితాండాకు గురువారం తీసుకురాగ రాజు మృతి విషయం తెలుసుకున్న జర్పుల మంజులనాయక్ బాదిత కుటుంబాన్ని పరమార్శించి తన వంతు సహకారంగా 5వేల రూపాయలు ఆర్థిక సాయంగా అందజేశారు. మృతుడు రాజు పిల్లల చదువులకు తన వంతు సహకారం ఉంటుందని బాదిత కుటుంబానికి బరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జాంప్లానాయక్, లక్ష్మణ్, కృష్ణ, రమేష్, విజేందర్‌పవార్, మోతిలాల్, శంకర్, గాంగ్య, జగదీష్, శేష్యా, బాల్యా, సాలి, గణేష్, పద్మ, సురేష్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.